ప్రజాశక్తి

మంగళవారం 11 జూన్ 2024 8 పేజీలు





గుంటూరు పల్నాడు

సాగుకు తప్పని జాప్యం!

ప్రజాశక్తి - గుంటూరు జిల్లాప్రతినిధి

నైరుతి ఆశాజనకంగా ఉన్నా నిరాశాజనకంగా నీటి నిల్వలు

నైరుతీ రుతుపవనాల ప్రభావం వల్ల గుంటూరు, పల్నాడు జిల్లాల్లో ఒక మోస్తరు నుంచి భారీ వర్షాలు నమోదవుతున్నాయి. ఈనెల ఒకటో తేదీ నుంచి రెండు జిల్లాల్లో ఖరీఫ్ సీజన్ ప్రారంభం కాగా ఇప్పటి వరకు వర్షపాతం కొంత మేరకు ఆశాజనకంగా ఉంది. ఈనెల 10వ తేదీ వరకు గుంటూరు సగటుగా కురవాల్సిన వర్షపాతం 32.4 మిల్లీ మీటర్లు కాగా కురిసిన సగటు వర్షపాతం 50.3 మిల్లీ మీటర్లుగా నమోదైనట్లు అధికార వర్గాలు తెలిపాయి. జిల్లాలోని 6 మండలాల్లో నిర్ణీత వర్షపాతం కంటే ఎక్కువ నమోదైందని అధికారులు తెలిపారు. పల్నాడు జిల్లాలో 10 రోజుల్లో సగటు కురవాల్సిన వర్షపాతం 27 మిల్లీ మీటర్లు కాగా ఇప్పటి వరకు జిల్లాలో కురిసిన సగటు వర్షపాతం 52.7 మిల్లీ మీటర్లుగా నమోదైంది. పల్నాడు జిల్లాలో 9 మండలాల్లో

▶ 2లో



గుంటూరు జిల్లాలో అత్యధికవర్షపాతం వివరాలు

ప్రత్తిపాడు	137.2
చేబ్రోలు	98.4
పెదనందిపాడు	91.0
పెదకాకాని	65.6
పొన్నూరు	61.2
కాకుమాను	56.8

పల్నాడు జిల్లాలో అత్యధికవర్షపాతం వివరాలు

మాచర్ల	147.5
వెల్దుర్తి	104.2
రెంటచింతల	107.8
రాజుపాలెం	90.8
అచ్చంపేట	87.8
పిడుగురాళ్ల	75.2
క్రోసూరు	70.6
యడ్లపాడు	61.0
దుర్గి	60.0



విలేకర్లతో మాట్లాడుతున్న పి.ప్రేమ్‌కుమార్, జి.విజయ సారథి, ఇతర నాయకులు

విద్యారంగ బలోపేతానికి పూనుకోవాలి

- ఉపాధ్యాయ ఖాళీల భర్తీతోపాటు జీవో 117ను రద్దు చేయాలి
- నూతన ప్రభుత్వానికి యుటిఎఫ్ విన్నపం

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

విద్యా రంగంలో వెనుకబడిన పల్నాడు జిల్లాతో పాటు రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ విద్యా రంగాన్ని బలోపేతం చేసేందుకు నూతన ప్రభుత్వం కృషి చేయాలని యుటిఎఫ్ పల్నాడు జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పి.ప్రేమ్ కుమార్, జి.విజయసారథి కోరారు. ఈ సందర్భంగా పల్నాడు జిల్లా కేంద్రం నరసరావుపేటలోని యుటిఎఫ్ జిల్లా కార్యాలయంలో సోమవారం విలేకర్లతో

2 లో

చంద్రశేఖర్‌కు గ్రామీణాభివృద్ధి, కమ్యూనికేషన్ శాఖలు

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి



కేంద్ర సహాయ మంత్రిగా ఆదివారం రాత్రి ప్రమాణస్వీకారం చేసిన గుంటూరు ఎంపి పెమ్మసాని చంద్రశేఖర్‌కు రెండు శాఖలను కేటాయించారు. సోమవారం విడుదల చేసిన శాఖల్లో పెమ్మసానికి కీలకమైన గ్రామీణాభివృద్ధి, కమ్యూనికేషన్ల శాఖల సహాయమంత్రిగా నియమించినట్టు కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన ప్రకటనలో పేర్కొన్నారు. తొలుత ఆయనకు వైద్యారోగ్యశాఖ సహాయ మంత్రి పదవి వస్తుందని భావించినా గ్రామీణాభివృద్ధి, కమ్యూనికేషన్లు రావడం కొంత మెరుగైన పరిణామం అని టిడిపి వర్గాలు భావిస్తున్నాయి. గ్రామీణాభివృద్ధి ద్వారా జిల్లాకు నిధులు ఎక్కువ తెచ్చుకోవచ్చని అంచనా వేస్తున్నాయి. గతంలో యుఎన్‌పిఎ హయాంలో ఈ శాఖను అప్పట్లో కింజారపు ఎర్రంన్నాయుడుకి కేటాయించారు. తద్వారా గ్రామీణాభివృద్ధికి పథకాలకు అప్పట్లో నిధులు ఎక్కువ తేగలిగారు. ప్రధాన మంత్రి గ్రామీణ సడక్ యోజన, జలజీవన్ మిషన్ వంటి పథకాలకు నిధులు ఎక్కువగా తెచ్చుకోగలిగితే గ్రామీణ ప్రాంతాల్లో రహదారుల నిర్మాణానికి, తాగునీటి పథకాలకు బాగా వినియోగించుకోవచ్చునని అధికారులు తెలిపారు.



రోడ్డు ప్రమాదంలో ఇద్దరు దుర్మరణం

10 మందికి గాయాలు - పెదకాకాని వద్ద వరుసగా నాలుగు వాహనాల ఢీ

వార్త మెయిన్‌లో



వానతో నేలకూలిన భారీ చెట్టు

ప్రజాశక్తి - మాచర్ల

పట్టణంలో సోమవారం కురిసిన వర్షానికి స్థానిక మున్సిపల్ కార్యాలయం ఎదురుగా ప్రధాన రహదారిపై భారీ చెట్టు కూలిపోయింది. సమయానికి అక్కడ ఎవరు లేకపోవటంతో పెద్ద ప్రమాదం తప్పింది. ఎన్నో ఏళ్ల నుండి ఉన్న చెట్టు కూకటి వేళ్లతో పెకలించుకుని పడిపోయింది. చెట్టు ఉన్న ప్రాంతంలో మున్సిపాలిటీ ట్యాప్ ఒకటి ఉండటం, సదరు ట్యాప్‌లో నిత్యం నీరు లికేజి ఆవుతుండటంతో ఆ ప్రాంతం మెత్తగా మారి చెట్టు పడిపోయినట్లుగా స్థానికులు చెబుతున్నారు. చెట్టు పడిపోవడంతో ట్రాఫిక్ సమస్య ఏర్పడింది. మున్సిపల్ సిబ్బంది రంగంలోకి దిగి చెట్టును తొలగిస్తున్నారు.

ఈ-పోస్ట్ ద్వారా ప్రజాప్రతినిధులకు శుభాకాంక్షలు

వినూత్న కార్యక్రమానికి పోస్టల్ శాఖ శ్రీకారం

ప్రజాశక్తి-గుంటూరు

సార్వత్రిక ఎన్నికల్లో గెలుపొందిన ఎమ్మెల్యేలు, ఎంపిలు, మంత్రులు, ముఖ్యమంత్రు, ప్రధాన మంత్రికి ఈ-పోస్ట్ ద్వారా అభినందనలు తెలిపేందుకు తపాలా శాఖ ఒక వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని గుంటూరు డివిజన్ పోస్టల్ సూపరింటెండెంట్ యలమందయ్య ఒక ప్రకటనలో తెలిపారు. ఎన్నికల్లో విజయం సాధించిన ప్రతి ప్రజా ప్రతినిధికి కేవలం రూ.10ల (జిఎస్‌టి అదనం) రుసుం చెల్లించి, దగ్గరలోని ఏదైనా పోస్టాఫీసులో ఈ-పోస్ట్ ద్వారా తమ ప్రియతమ నేతకు శుభాకాంక్షలు పంపవచ్చన్నారు. ఇలా పంపిన సందేశాలు నేరుగా మీ అభిమాన నాయకుల చేతికి చేరతాయన్నారు. ఈ-పోస్ట్ ద్వారా ప్రజలు 155000 కంటే

▶ 2లో

ఒరిస్సా నుండి తెనాలికి గంజాయి

- ఎనిమిది మంది అరెస్టు - రెండు కిలోల సరుకు స్వాధీనం
- గంజాయిని సమూలంగా అరికడతాం : డీఎస్పీ

ప్రజాశక్తి తెనాలి



వివరాలు వెల్లడిస్తున్న డీఎస్పీ, ముసుగులో నిందితులు

చాప కింద నీరులా పట్టణాన్ని చుట్టేసిన గంజాయిని సమూలంగా అరికడతామని డీఎస్పీ ఎం.రమేష్ చెప్పారు. త్రీటౌన్ పరిధిలో 8 మంది గంజాయి విక్రేతలను అరెస్టు చేసి వారి నుంచి రెండు కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్న సందర్భంగా సోమవారం విలేకర్లకు వివరాలు వెల్లడించారు. త్రీ టౌన్ పోలీసులకు ఆదివారం అందిన విశ్వసనీయ సమాచారంతో బాలాజీరావుపేటలోని ఓ ప్రైవేటు స్థలంలో గంజాయి విక్రేతలు ఉన్నారని తెలుసుకుని, సీఐ ఎస్.రమేష్‌బాబు ఆధ్వర్యంలో దాడి చేశారు. వారి వద్ద 2 కిలోల గంజాయి కలిగిన సంచులను స్వాధీనం చేసుకుని, ఎనిమిది మందిని అదుపులకు తీసుకున్నారు. పోలీసులు

▶ 2లో

సాగుకు తప్పని జాప్యం!

(మొదటి పేజీ తరువాయి)

అవసరానికి మించి వర్షపాతం నమోదైంది.

ఈ ఏడాది నైరుతీ కొంత మేరకు ఆశాజనకంగా ఉన్నట్టు కన్పిస్తున్నా జలాశయాల్లో నీటి నిల్వలు చాలా తక్కువగా ఉండటంతో ఖరీఫ్ సాగు ప్రారంభంలో కొంత జాప్యం తప్పదని అధికారులు అంచనా వేస్తున్నారు. ప్రధానంగా డెల్టా కాల్వలకు పులిచింతల నుంచి ఇప్పట్లో నీరు విడుదల అయ్యే అవకాశం లేదు. పులిచింతల జలాశయం గరిష్ట నీటి వల్ల 45.77 టీఎంసీలు కాగా సోమవారం సాయంత్రంకు 0.75 టీఎంసిలే నీటినిల్వ ఉంది. ఎగువ నుంచి నీటి ప్రవాహం రాకపోవడం వల్ల శ్రీశైలం, నాగార్జునసాగర్, పులిచింతల జలాశయాలు పూర్తిగా దిగువ స్థాయికి పడిపోయాయి. ప్రధానంగా శ్రీశైలంలో గరిష్ట నీటినిల్వ 215.80 టీఎంసీలు కాగా సోమవారం సాయంత్రంకు 33.72 టీఎంసీలు మాత్రమే ఉంది. నాగార్జున సాగర్‌లో గరిష్ట నీటినిల్వ 312.01 టీఎంసీలుకాగా ప్రస్తుతం 122.69 టీఎంసీలు మాత్రమే నిల్వ ఉన్నాయి. మొత్తంగా ప్రధాన జలాశయాల్లో కనీస నీటి నిల్వలు లేకుండా పోతున్నాయి. నాగార్జున సాగర్, శ్రీశైలంలో నీటి నిల్వ డెడ్ స్టోరేజికి చేరుకున్నాయి. పులిచింతలలో పరిస్థితి అత్యంత దయనీయంగా ఉంది. డెల్టాలో సాగుకు పులిచింతల నుంచి నీటిని వినియోగించే అవకాశం లేకపోవడంతో వచ్చేనెల మొదటి వారంలో పట్టిసీమ నుంచి గోదావరి జలాలను కృష్ణాడెల్టాకు విడుదల చేసే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. జలాశయాల్లో నీటి నిల్వలు లేకుండా సాగుపై రైతులు ముందడుగు వేయలేకపోతున్నారు. గుంటూరు జిల్లాలో 4 లక్షల ఎకరాల్లో, పల్నాడు జిల్లాలో ఏడు లక్షల ఎకరాల్లో పంటలు సాగు చేయాల్సి ఉంది. ప్రస్తుతం ముందస్తు ఖరీఫ్ సాగు జరుగుతోంది. కురిసిన వర్షాలతో ఆరుతడి పంటలు సాగు చేస్తున్నారు. నువ్వులు, పెసర, మినుము, జ్యూట్, జనుము, పిల్లిపెసర తదితర పంటలను సాగు చేస్తున్నారు. రెండు జిల్లాలో ప్రస్తుతం రైతులు భూములను దుక్కి దున్నీ సేద్యానికి సిద్ధం చేస్తున్నారు. త్వరలో ఏరువాక పౌర్ణమి నుంచి వ్యవసాయ పనులకు పూర్తిస్థాయిలో శ్రీకారం చుడతారని అధికారులు భావిస్తున్నారు.

ఒరిస్సా నుండి తెనాలికి గంజాయి

(మొదటి పేజీ తరువాయి)

అదుపులోకి తీసుకున్న వారిలో కలకత్తాకు చెందిన మహమ్మద్ షఫీ సత్తార్, పట్టణంలోని చంద్రబాబు నాయుడు కాలనీకి చెందిన షేక్ అబ్దుల్ రెహమాన్, సయ్యద్ మహమ్మద్ సోహైల్ అలియాస్ బట్లు, డొంక రోడ్డు కు చెందిన రాపోలు నరసింహారావు, కొమ్మ తోటి బాలరాజు, చెంచుపేటకు చెందిన జమళ్ళమూడి గోపి, పాండురంగపేటకు చెందిన దిడ్ల ప్రభుదేవా అలియాస్ చంటి, మారిసుపేటకు చెందిన ఆకురాతి భరత్ అలియాస్ చిన్న ఉన్నారు. నిందితుల్లో ఒకరైన మహమ్మద్ షఫీ సర్దార్ కొంతకాలం క్రితం కలకత్తా నుంచి వచ్చి పట్టణంలో ఉంటూ ఓ టైలరింగ్ షాప్‌లో పని చేస్తున్నాడు. అతను ఒరిస్సా రాష్ట్రంలో రెండు కిలోల గంజాయిని అతి చౌకగా కొనుగోలు చేసి, తెనాలి ప్రాంతానికి తెచ్చి నిందితులతో కలిసి చిన్న ప్యాకెట్లుగా చేసి విక్రయించి సొమ్ము చేసుకుంటున్నారు.. ఎన్నికల సమయానికి ముందు గంజాయి పై ఆరు కేసులు నమోదు చేసి 29 మందిని అరెస్టు చేశారు.

గంజాయి ఆట కట్టించేందుకు పోలీసులు పకడ్బందీగా పని చేస్తున్నారని, ఎన్నికల విధుల్లో బిజీగా ఉన్న నేపథ్యంలో కొంత ఆలస్యమైనా తిరిగి నిఘా ముమ్మరం చేసినట్లు డీఎస్పీ చెప్పారు. ప్రత్యేకంగా టీములు ఏర్పాటు చేసి గంజాయిని అరికట్టేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ఎమ్మెల్యే నాదెండ్ల మనోహర్‌ను ఇటీవల కలిసిన సందర్భంగా గంజాయి విక్రేతలను ఉపేక్షించొద్దని, తెనాలి నియోజకవర్గంలో గంజాయి ఆనవాళ్లు కనిపించకుండా చేయాలని ఆదేశించినట్లు చెప్పారు. పిల్లల వ్యవహార శైలిని తల్లిదండ్రులు నిత్యం గమనిస్తూ ఉండాలని, విద్యాసంస్థల యాజమాన్యం కూడా విద్యార్థుల కదలికను గమనిస్తూ ఉండాలని సూచించారు. గంజాయిని అరికట్టడంలో ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలన్నారు. నిందితులను అదుపులోకి తీసుకోవడంలో చాకచక్యంగా వ్యవహరించిన సిఐ రమేష్‌బాబుతో పాటు ఎస్ఐలు వెంకటేశ్వరరావు, ప్రకాష్, ఎఎస్ఐ దేవప్రసాద్, కానిస్టేబుల్స్ పి మురళి, వి. శ్రీహరి, డి.సురేష్, సిహెచ్ రామ్మూర్తి బృందాన్ని డీఎస్పీ అభినందించారు.

సమాజానికి మేలుకొలుపు నాటికలు

ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ - సందేశాత్మకంగా సాగిన నాటికల పోటీలు



ప్రజాశక్తి - పొన్నూరు

పొన్నూరు కళాపరిషత్ నిడుబ్రోలు - పొన్నూరు 23వ ఉభయ తెలుగు రాష్ట్రాల స్థాయి ఆహ్వాన నాటికల పోటీలు మూడు రోజులపాటు రసరమ్యంగా సాగాయి. నిడుబ్రోలు జిల్లా పరిషత్ హై స్కూలు ఆవరణలో డాక్టర్ నన్నపనేని జ్ఞానేంద్రనాథ్ కళా ప్రాంగణంలో సోమవారం సాయంత్రం కళాపరిషత్ వ్యవస్థాపక అధ్యక్షులు దివంగత టి.బి.కె.వి ప్రసాదరావు కళా ప్రాంగణంలో డాక్టర్ టీ.బి కె.వి. ప్రసాద్ రావు, నటరాజు కుప్పిలి వెంకటేశ్వరరావు చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం నరేంద్ర కుమార్ మాన్యం సుజన జయంతి నటరాజ పూజతో నాటికల పోటీలు ప్రారంభించారు. కోన శశికళ ప్రార్థనా గీతం ఆలపించారు. వీరవనం ఎంపీపీ స్కూల్ చిన్నారి ఆయేషా ఫిరదౌసి శాస్త్రీయ నత్యం ఆహుతులను అలరించింది. బుర్రి స్వాత్విక్, సూర్య ప్రకాష్ లచే ఆదిత్య హదయం శ్లోకాలాపన సాగింది. అనంతరం డి.వి.ఎస్.ఎం చారిటబుల్ ట్రస్ట్ విద్యార్థులచే అభ్యుదయ గీతాలు ఆలపించారు. నాటికల పోటీల ముగింపు రోజున కరణం సురేష్ మెమోరియల్ థియేటర్స్ గుంటూరు వారి నాలోన నీవే.. నాటికను కొత్తూరి సావిత్రి జ్ఞాపకార్థం భర్త సత్యనారాయణ సమర్పించారు. ఆరాధన ఆర్ట్స్ అకాడమీ గుంటూరు వారి క్షేత్రం.. నాటిక (ప్రత్యేక ప్రదర్శన) ను స్వర్గీయ దేవరపల్లి మస్తాన్రావు, వెంకట సుబ్బమ్మ జ్ఞాపకార్థం వారి కుమారుడు డాక్టర్ దేవరపల్లి హరిప్రసాద్(హైదరాబాద్) సమర్పించారు.

నటరాజు కుప్పిలి వెంకటేశ్వరరావు శత జయంతి స్మారక సంచిక ఆవిష్కరణ సభ జరిగింది. ఈ సభకు కళాపరిషత్ కార్యనిర్వాహక అధ్యక్షులు ఆకుల సాంబశివరావు అధ్యక్షత వహించారు. పొన్నూరు కళా పరిషత్ అధ్యక్షులు ఆంజనేయులు నాయుడు మాట్లాడుతూ కళాపరిషత్ తరపున నాటికల పోటీలు నిర్వహించేందుకు అన్ని విధాలుగా సహకరించిన కళాపోషకులకు, విజయవంతం చేసేందుకు భాగస్వాములైన కళాపరిషత్ సభ్యులకు కతజ్ఞతలు తెలియజేశారు. అతిథులను పరిషత్ ఉపాధ్యక్షులు డి. శివరామ కోటేశ్వరరావు సభకు పరిచయం చేశారు. డాక్టర్ కె. వి. ఎన్ .డి ప్రసాద్ (విశాఖపట్నం) డాక్టర్ కొల్లి రామ్మోహనరావు,హైదరాబాద్ పద్మశ్రీ నాజర్ కళాక్షేత్రం చైర్మన్ ఆకురాతి మురళీకష్ణ తదితరులు శత దినోత్సవ సంచికను ఆవిష్కరించారు. నాటికల పోటీల విజేతలకు న్యాయ నిర్ణయితలు డాక్టర్ కేజీ వేణు(విశాఖపట్నం), ఏ.వి.శివయ్య(చిలకలూరిపేట) లు బహుమతి ప్రధానం చేశారు. ఈ సందర్భంగా సభలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న పొన్నూరు ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ మాట్లాడుతూ సమాజ హితానికి నాటికలు మేలుకొలుపు అని పేర్కొన్నారు. సందేశాత్మకంగా సాగిన నాటికలు నేటి తరానికి స్ఫూర్తినిస్తాయని అన్నారు. నాటక రంగాన్ని ప్రోత్సహించవలసిన అవసరం ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. పొన్నూరు నాటక కళాపరిషత్ నిర్వాహకులు గత 22 సంవత్సరాలుగా చేస్తున్న కృషిని ప్రత్యేకంగా అభినందించారు. తొలుత నరేంద్ర కుమార్ ను కళాపరిషత్ అధ్యక్షులు ఆంజనేయులు నాయుడు, పరిషత్ కార్యనిర్వాహక అధ్యక్షులు ఆకుల సాంబశివరావు, కార్యవర్గ సభ్యులు ఘనంగా సత్కరించారు.





దాంపత్య జీవితం మహత్తరమైనది

మధ్య తరగతి యువకుడికి కన్నతల్లి అంటే సర్వస్వం. ప్రేమించి పెళ్లి చేసుకున్న భార్యపై అంతులేని ప్రేమ, గౌరవం. తల్లి, భార్య అన్యోన్యంగా ఉండాలని భావిస్తాడు. భార్యాభర్తల మధ్య ఏర్పడిన మనస్పర్థలు కారణంగా భార్య విడా కులు కావాలని కోరుతుంది. దాంపత్య జీవితం విలువ గురించి తెలియజేసే ఇతివృత్తమే నాలోన నీవే నాటిక ప్రధానాంశం.

ఆడపిల్లలను బ్రతకనిద్దాం.. బ్రతికించు కుందాం

రైతులు వ్యవసాయ క్షేత్రంలో పంట పండించకపోతే, మానవజాతికి తిండి ఉండదు.. స్త్రీమూర్తులు కడుపు పంట పండించకపోతే.. మానవ సృష్టి ఉండదు.. మేధావులు, మహానుభావులు పుట్టింది ఆ క్షేత్రం నుండే. అటువంటి క్షేత్రాలను కాపాడుకుందాం.. ఆడపిల్లలను బ్రతకనిద్దాం. బ్రతికించు కుందాం.. అని తెలియజేసే ఇతివత్తమే క్షేత్రం నాటిక. ప్రదర్శించిన రెండు నాటికలు ప్రేక్షకులను అలరింపజేశాయి.

ఘనంగా బాలకృష్ణ పుట్టినరోజు వేడుకలు



ప్రజాశక్తి - నరసరావుపేట

హిందుపురం ఎమ్మెల్యే, సినీహీరో నందమూరి బాలకృష్ణ 64వ పుట్టినరోజు వేడుకలు స్థానిక టిడిపి జిల్లా కార్యాలయంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. టిడిపి జిల్లా అధ్యక్షులు కొమ్మాలపాటి శ్రీధర్, ఇతర నాయకులు కేక్ కట్ చేశారు. శ్రీధర్ మాట్లాడుతూ బాలకృష్ణ హిందుపురంలో హ్యాట్రిక్ విజయం సాధించారని, ఎమ్మెల్యే గానే కాకుండా బసవతారకం కేన్సర్ హాస్పిటల్ చైర్మన్‌గా అనేక మంది రోగులకు ప్రాణదానం చేస్తున్నారని కొనియాడారు. కార్యక్రమంలో నాయకులు కె.కిరణ్, కె.విజయ్ కుమార్, వి.నర్సయ్య, జి.జనార్ధన్‌బాబు, పాల్గొన్నారు.

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్ : హిందూపురం ఎమ్మెల్యే, సినీహీరో నందమూరి బాలకృష్ణ పుట్టిన రోజు వేడుకలు సోమవారం పలుచోట్ల ఘనంగా నిర్వహించారు. సత్తెనపల్లి పట్టణంలోని టిడిపి ప్రజావేదిక వద్ద ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో కేకును కట్ చేశారు. అనంతరం ఆదరణ, మొల్లమాంబ వృద్ధాశ్రమాల్లో అన్నదానం చేశారు. టిడిపి నాయకులు, ఆస్పత్రి అభివృద్ధి కమిటీ మాజీ చైర్మన్ లయన్ కంబాల వెంకటేశ్వరరావు పుట్టినరోజు సందర్భంగా ఆయనతో కేక్ కట్ చేయించి శుభాకాంక్షలు తెలిపారు.

ప్రజాశక్తి - విజయపురిసౌత్

టిడిపి, జనసేన నాయకుల ఆధ్వర్యంలో విజయపురిసౌత్‌లో కేక్‌ను కట్‌చేశారు. టిడిపి మండల అధ్యక్షులు నేరేటి వీరాస్వామి యాదవ్ మాట్లాడారు.

ప్రజాశక్తి - మాచర్ల

స్థానిక వెంకటేశ్వర థియేటర్ సెంటర్‌లో కేక్ కట్ చేశారు. టిడిపి పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు కె.దుర్గారావు, బి.శ్రీనివాసరావు, ఎం.చినవెంకటరామిరెడ్డి, పి.పుల్లారావు, బాబు పాల్గొన్నారు. కాగ హైదరాబాద్‌లో బాలకృష్ణను ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

ప్రజాశక్తి-తెనాలిరూరల్

వరసగా మూడు సార్లు హ్యాట్రిక్ విజయం సాధించిన నందమూరి బాలకష్ణను టిడిపి నేతలు కొనియాడారు. సోమవారం బాలకష్ణ 64వ పుట్టినరోజు సందర్భంగా స్థానిక టిడిపి కార్యాలయంలో పార్టీ నేతలు భారీ కేక్ కట్ చేసి మిఠాయిలు పంచారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ వెండి తెర నటనలోనూ ఇటు ప్రజా ప్రజాసేవకు కషి చేస్తున్న బాలకష్ణను అభినందించారు. కగగగ్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షులు తాడిబోయిన హరిప్రసాద్, జొన్నాదుల మహేష్, డా వేమూరి శేషగిరి రావు, వసంతం అశోక వర్ధన్, శాఖమూరి చలపతి రావు, మల్లవరపు విజయ్, కన్నయ్య, ఫనిదపు దుర్గ, బ్రహ్మేశ్వర రావు, రమ్య, కామేశ్వరి, పూర్ణ చంద్ర తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి మంగళగిరి

హిందూపురం టీడీపీ ఎమ్మెల్యే, సినీ హీరో నందమూరి బాలకృష్ణ జన్మదిన వేడుకలను టీడీపీ కార్యాలయం ఎమ్మెస్సెస్ భవన్‌లో సోమవారం ఘనంగా నిర్వహించారు. మంగళగిరి పట్టణ అధ్యక్షులు దామర్ల రాజు, మంగళగిరి మండల అధ్యక్షులు తోట పార్థసారథి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి అభిమానులకు తినిపించారు. కార్యక్రమంలో మంగళగిరి నియోజకవర్గం టిడిపి సమన్వయకర్త నందం అబద్దయ్య, పట్టణ ఉపాధ్యక్షులు గోవాడ దుర్గారావు, పట్టణ ప్రధాన కార్యదర్శి షేక్ రియాజ్, మండల ప్రధాన కార్యదర్శి మల్లవరపు వెంకట్, రాష్ట్ర బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి గుత్తికొండ ధనుంజయరావు, రాష్ట్ర తెలుగురైతు కార్యదర్శి గాదె పిచ్చిరెడ్డి, రాష్ట్ర తెలుగు మహిళ కార్యదర్శి వింజమూరి ఆషాబాల, తదితరులు పాల్గొన్నారు.

ఈ-పోస్ట్ ద్వారా ప్రజాప్రతినిధులకు శుభాకాంక్షలు

(మొదటి పేజీ తరువాయి)

ఎక్కువ పోస్ట్ ఆఫీసుల నెట్‌వర్క్ ద్వారా ఎలక్ట్రానిక్ ట్రాన్స్‌మిషన్, ఫిజికల్ డెలివరీ కలయికతో దేశంలోని ఏ చిరునామాకైనా తమ సందేశాలు పంపించవచ్చని వివరించారు. ఇంటర్నెట్ ద్వారా ఈ-పోస్ట్ సందేశాలను సాఫ్ట్ కాపీగా పంపుతుందన్నారు. గమ్యస్థానంలో అది హార్డ్‌కాపీ రూపంలో చిరునామాదారునికి డెలివరీ చేయబడుతుందన్నారు. ఎ4 పరిమాణం గల పేజీని ఈ పోస్ట్ ద్వారా పంపించవచ్చని, ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

విద్యారంగ బలోపేతానికి పూనుకోవాలి

(మొదటి పేజీ తరువాయి)

మాట్లాడారు. ప్రభుత్వ విద్య రంగాన్ని ఉపాధ్యాయులు, మేధావులు కలిసి సమిష్టిగా బాధ్యతతో కాపాడుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. నూతన ప్రభుత్వానికి అభినందనలు తెలియజేస్తూ ప్రభుత్వ విద్యా రంగంలో గత ప్రభుత్వం అవలంబించిన ఒంటెద్దు పోకడల వల్ల అనేక సమస్యలు నెలకొన్నాయని గుర్తు చేశారు. ఆ సమస్యలను మొత్తం పరిష్కారం కోసం నూతన ప్రభుత్వం చర్యలు చేపట్టాలన్నారు. గత ప్రభుత్వం విడుదల చేసిన జీవో 117 ద్వారా ప్రాథమిక పాఠశాలలను బలి చేశారని దీంతో 3,4,5 తరగతుల పిల్లలు ఎక్కువ శాతం బడికి దూరమయ్యారని చెప్పారు. తక్షణమే జీవో 117ను రద్దు చేయాలని కోరారు. ఉపాధ్యాయుల అక్రమ బదిలీలు నిలిపివేయాలని, సిపిఎస్ రద్దు చేయాలని, 1998-2008 టీచర్లను రెగ్యులర్ చేయాలని కోరారు. మెగా డీఎస్సీని విడుదల చేసి 25 వేల ఖాళీలను భర్తీ చేయాలన్నారు. ఉపాధ్యాయుల సమస్యలను చర్చల ద్వారా పరిష్కరించాలని కోరారు. సమావేశంలో జిల్లా గౌరవాధ్యక్షులు కె.శ్రీనివాస్‌రెడ్డి, జిల్లా సహాధ్యక్షురాలు ఎ.భాగేశ్వరిదేవి, జిల్లా కోశాధికారి జై వాల్యా నాయక్, జిల్లా కార్యదర్శులు కె.తిరుపతిస్వామి, వి.నాగేశ్వరరావు, షేక్ అయేషా సుల్తానా, షేక్ కాసింపీరా, అరుణకుమారి పాల్గొన్నారు.

విద్యుత్ షాక్‌తో యువకుడు మృతి

ప్రజాశక్తి- దుర్గి

దుర్గి మండల పరిలోని జంగమహేశ్వర పాడు శివారులో ఉన్న వినీత్ లైఫ్ సైన్సెస్ ప్రైవేట్ లిమిటెడ్ మెడికల్ కంపెనీలో ఎలక్ట్రికల్ షాక్ తగిలి నక్క గణేష్ సోమవారం మరణించాడు. దుర్గి ఎస్పై కోటయ్య తెలిపిన వివరాలు ప్రకారం పట్లవీడు గ్రామానికి చెందిన నక్క గణేష్ (27) రెండు సంవత్సరాలుగా వినీత్ లైఫ్ సైన్సెస్ ప్రైవేట్ లిమిటెడ్ లో ఎలక్ట్రికల్ ఫిట్టర్ గా పని చేస్తున్నాడు. యధావిధిగా ప్రతిరోజు పట్లవీడు నుంచి కంపెనీకి వర్కు నిమిత్తం రాగా ఈ కంపెనీకి సంబంధించి వాటర్ బోర్ కంపెనీలో కాకుండా సుమారు 1 1/2 కిలోమీటర్ లోపల ఉన్న పంట పొలాల్లో ఉండటంతో మేనేజర్ అక్కడికి వెళ్లి బోరు వేయవలసిందిగా చెప్పడంతో గణేష్ బోర్ ఆన్ చేయడానికి అక్కడికి వెళ్ళగా ఎంతసేపు అయినప్పటికీ బోర్ ఆన్ అవ్వకపోగా ఫోన్ చేసిన స్పందించకపోవడంతో తోటి ఉద్యోగులు సాయి తేజ, ప్రకాష్ ఇద్దరు కలిసి చూసి వద్దామని వెళ్లగా అక్కడ గణేష్ విగతజీవుడై పడి ఉండటం గమనించారు. బోరు వేసే పెట్టనుండి ఎలక్ట్రికల్ షాక్ వస్తుండటంతో సంబంధిత విద్యుత్ లైన్ కట్ చేసి వెంటనే దుర్గి ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకురాగా అప్పటికే గణేష్ మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. అనంతరం పోస్ట్ మార్టం నిమిత్తం మాచర్ల ప్రభుత్వాసుపత్రికి తరలించారు. గణేష్ కి సంవత్సరం క్రితమే పెళ్లికాగ వారం క్రితం తనకి ఒక పాప పుట్టిందని వాళ్ల భవిష్యత్తు ఏంటని గణేష్ తండ్రి విలపించాడు. యాజమాన్యం కనీస జాగ్రత్తలు తీసుకోక పోవడం వల్లే తన కుమారుడు మరణించాడని, న్యాయం చేయాలని కోరాడు.

మహారాజశ్రీ అదనపు సీనియర్ సివిల్ జడ్జి కోర్టు నరసరావుపేట.
I P.No. 21/2024

Between:
1) మాత్రం మాధవరావు .... పిటిషనర్
And
1) నెల్లూరి నరసింహారావు మరియు ఇతరులు ..... రెస్పాండెంట్స్

R1) నెల్లూరి నరసింహారావు (age 48) S/o అచ్చారావు, వ్యాపారం, పమిడిపాడు గ్రామం, నరసరావుపేట మండలం, జెసిజెసి, పల్నాడు జిల్లా.
R2) కరణం జ్యోతి(age 40) w/o రవిచంద్,గృహిణి, R/o వైఎస్సార్ విగ్రహం సెంటర్, అగ్రహారం, నరసరావుపేట మండలం,జెసిజెసి, పల్నాడు జిల్లా.
R3) సాగినేని రాములు(age 60) S/o వెంకటేశ్వర్లు, వ్యాపారం, అగ్రహారం, నరసరావుపేట మండలం,జెసిజెసి, పల్నాడు జిల్లా.
R4) సాగినేని పద్మావతి(age 40) w/o సురేష్, గృహిణి, వ్యాపారం, అగ్రహారం, నరసరావుపేట మండలం,జెసిజెసి, పల్నాడు జిల్లా.
R5) కసిందల నరేంద్ర (age 45) S/o రామయ్య, వ్యవసాయం R/o వినాయకుని ఆలయం వద్ద,పమిడిపాడు గ్రామం, నరసరావుపేట మండలం, జెసిజెసి, పల్నాడు జిల్లా.
R6) పెండ్యాల తిరుపతయ్య(age 58) S/o జానకిరామయ్య, వ్యవసాయం, పమిడిపాడు గ్రామం, నరసరావుపేట మండలం,జెసిజెసి, పల్నాడు జిల్లా.
R7) పోపూరి బాబు (age 40) S/o రామారావు, వ్యవసాయం R/o వినాయకుని ఆలయం వద్ద,పమిడిపాడు గ్రామం, నరసరావుపేట మండలం,జెసిజెసి, పల్నాడు జిల్లా.
R8) పెండ్యాల సాంబయ్య (age 45) S/o రామయ్య, వ్యవసాయం R/oవినాయకుని ఆలయం వద్ద,పమిడిపాడు గ్రామం, నరసరావుపేట మండలం,జెసిజెసి, పల్నాడు జిల్లా.
R9) కోలా శ్రీనివాసరావు (age50) S/o మోహనరావు, వ్యవసాయం R/o వినాయకుని ఆలయం వద్ద,పమిడిపాడు గ్రామం, నరసరావుపేట మండలం,జెసిజెసి, పల్నాడు జిల్లా.
R10) మద్దతపు రామయ్య (age 38) S/o అయ్యన్న, R/o ప్రసాద్ షాప్ సెంటర్, పమిడిపాడు గ్రామం, నరసరావుపేట మండలం,జెసిజెసి, పల్నాడు జిల్లా.
R11) కేతి లీలా (age 38) w/o పుల్లయ్య,గృహిణి R/o ఆంజనేయ స్వామి ఆలయం వద్ద,పమిడిపాడు గ్రామం, నరసరావుపేట మండలం,జెసిజెసి, పల్నాడు జిల్లా.
R12) కేతి పుల్లయ్య (age 60) S/oకోటయ్య, వ్యవసాయం R/o బిసి కాలనీ,పమిడిపాడు గ్రామం, నరసరావుపేట మండలం, జెసిజెసి, పల్నాడు జిల్లా.
R13) కేతి కోటేశ్వరమ్మ (age 55) w/o పుల్లయ్య,గృహిణి R/o బిసి కాలనీ,పమిడిపాడు గ్రామం, నరసరావుపేట మండలం,జెసిజెసి, పల్నాడు జిల్లా.
R14) కటికల ఏడుకొండలు (age 58) S/o రాఘవులు,వ్యవసాయం R/o బిసి కాలనీ,పమిడిపాడు గ్రామం, నరసరావుపేట మండలం,జెసిజెసి, పల్నాడు జిల్లా.
R15) కటికల రామకృష్ణ (age 24) S/o సత్యం,వ్యవసాయం R/o బిసి కాలనీ,పమిడిపాడు గ్రామం, నరసరావుపేట మండలం,జెసిజెసి, పల్నాడు జిల్లా.
R16) మాత్రం నారాయణ (age 48) S/o వెంకటేశ్వర్లు,వ్యవసాయం R/o ఆంజనేయ స్వామి ఆలయంవద్ద,పమిడిపాడు గ్రామం, నరసరావుపేట మండలం,జెసిజెసి, పల్నాడుజిల్లా.
R17) పోపూరి వెంకటేశ్వర్లు (age 62) S/o రామారావు,వ్యవసాయం R/o ఆంజనేయ ఆలయం వద్ద,పమిడిపాడు గ్రామం, నరసరావుపేట మండలం,జెసిజెసి, పల్నాడు జిల్లా.
R18) మాత్రం ఏడుకొండలు (age 52) S/o వెంకటేశ్వర్లు,వ్యవసాయం R/o ఆంజనేయ ఆలయం వద్ద,పమిడిపాడు గ్రామం, నరసరావుపేట మండలం,జెసిజెసి, పల్నాడు జిల్లా.
R19) మాత్రం సాంబశివరావు (age 38) S/o తిరుపతిస్వామి,వ్యవసాయం R/o ఆంజనేయ ఆలయంవద్ద, పమిడిపాడు గ్రామం, నరసరావుపేట మండలం,జెసిజెసి, పల్నాడు జిల్లా.
R20) మాత్రం మల్లీశ్వరి (age 50) w/o తిరుపతిస్వామి (లేట్),గృహిణి R/o ఆంజనేయ ఆలయం వద్ద,పమిడిపాడు గ్రామం, నరసరావుపేట మండలం,జెసిజెసి, పల్నాడు జిల్లా.
R21) మాత్రం లక్ష్మయ్య (age 60) S/o రామయ్య,వ్యవసాయం R/o ఆంజనేయ ఆలయం వద్ద,పమిడిపాడు గ్రామం, నరసరావుపేట మండలం,జెసిజెసి, పల్నాడు జిల్లా.
R22) పిన్నెబోయిన శివ (age 55) S/o పాపయ్య,వ్యవసాయం R/o ఆంజనేయ ఆలయం వద్ద,పమిడిపాడు గ్రామం, నరసరావుపేట మండలం,జెసిజెసి, పల్నాడు జిల్లా.
R23) పూనాటి వెంకట్రావు (age 55) S/o రాములు,వ్యవసాయం R/oబజారుబావి సెంటర్,పమిడిపాడు గ్రామం, నరసరావుపేట మండలం,జెసిజెసి, పల్నాడు జిల్లా.
R24) పూనాటి బసవయ్య (age 55) S/o హనుమంతు,వ్యవసాయం R/o బజారు బావి సెంటర్,పమిడిపాడు గ్రామం, నరసరావుపేట మండలం,జెసిజెసి, పల్నాడు జిల్లా.
R25) పఠిలి కోటేశ్వరమ్మ (age 60) w/o బ్రహ్మయ్య,గృహిణి R/o బజారుబావి సెంటర్,పమిడిపాడు గ్రామం, నరసరావుపేట మండలం,జెసిజెసి, పల్నాడు జిల్లా.
R26) కంచేటి జయమ్మ (age 55) w/o వెంకటేశ్వర్లు,గృహిణి R/o రామదాసు బావి సెంటర్,పమిడిపాడు గ్రామం, నరసరావుపేట మండలం,జెసిజెసి, పల్నాడు జిల్లా.
R27) ఉప్పు ఏసులు (age 55) S/o నరసయ్య,వ్యవసాయం R/o బిసి కాలనీ, పమిడిపాడు గ్రామం, నరసరావుపేట మండలం,జెసిజెసి, పల్నాడు జిల్లా.
R28) బాతుల రామారావు (ageవ 55) S/o నరసింహయ్య,వ్యవసాయం R/o బిసి కాలనీ, పమిడిపాడు గ్రామం, నరసరావుపేట మండలం,జెసిజెసి, పల్నాడు జిల్లా.
R29) చల్లా కోటేశ్వరరావు (age 55) S/o కోటప్ప,వ్యవసాయం R/o బిసి కాలనీ,పమిడిపాడు గ్రామం, నరసరావుపేట మండలం,జెసిజెసి, పల్నాడు జిల్లా.
R30) యేటి వెంకట్రావు (age 55) S/o వెంకయ్య, వ్యవసాయం R/o కిట్టయ్య కొట్టు సెంటర్,పమిడిపాడు గ్రామం, నరసరావుపేట మండలం,జెసిజెసి, పల్నాడు జిల్లా.
R31) కసిందల కోటేశ్వరమ్మ (age 55) w/o సోరయ్య,గృహిణి R/o బిసి కాలనీ,పమిడిపాడు గ్రామం, నరసరావుపేట మండలం,జెసిజెసి, పల్నాడు జిల్లా.
R32)పఠిలి చిన్నమ్మ (age 55) w/o నరసింహారావు,గృహిణి R/o వినాయక ఆలయం వద్ద,పమిడిపాడు గ్రామం, నరసరావుపేట మండలం,జెసిజెసి, పల్నాడు జిల్లా.
R33) రుసుం సైదులు (age 60) S/o వెంకయ్య, వ్యవసాయం R/o శివాలయం సెంటర్,నకరికల్లు మండలం,జెసిజెసి, పల్నాడు జిల్లా.
R34) చిన్నంశెట్టి రవి కుమార్ (age 38) S/o శేషయ్య, వ్యవసాయం R/o చల్లగుండ్ల గ్రామం, నకరికల్లు మండలం,జెసిజెసి, పల్నాడు జిల్లా.
R35) మల్లెల నరసింహయ్య (age 62) S/o పెద్దనాగయ్య, వ్యవసాయం R/oఆంజనేయ స్వామి ఆలయంవద్ద, పమిడిపాడు గ్రామం, నరసరావుపేట మండలం,జెసిజెసి, పల్నాడు జిల్లా.
R36) పి.తిరుపతి స్వాములు (age 38) S/o వెంకటేశ్వర్లు, వ్యవసాయం R/o రామ దాసు బావి సెంటర్,పమిడిపాడు గ్రామం, నరసరావుపేట మండలం,జెసిజెసి, పల్నాడు జిల్లా.
R37) కసిందల నాగేశ్వరరావు (age65) S/o హనుమయ్య, వ్యవసాయం R/o రామదాసు బావి సెంటర్,పమిడిపాడు గ్రామం, నరసరావుపేట మండలం, జెసిజెసి, పల్నాడు జిల్లా.
R38) కాకర్ల శ్రీను (age 38) S/o రంగారావు, వ్యవసాయం R/o కిట్టయ్య కొట్టు సెంటర్,పమిడిపాడు గ్రామం, నరసరావుపేట మండలం,జెసిజెసి, పల్నాడు జిల్లా.
R39) కేతి వెంకటేశ్వర్లు (age 28) S/o శ్రీనివాసరావు, వ్యవసాయం R/o బిసి కాలనీ,పమిడిపాడు గ్రామం, నరసరావుపేట మండలం,జెసిజెసి, పల్నాడు జిల్లా.
R40) టి.సూరయ్య (age43) S/o కోటయ్య, ఆర్డీఓ కార్యాలయంలో ఉద్యోగం, పిడుగురాళ్ల పట్టణం & మండలం,జెసిజెసి, పల్నాడు జిల్లా.
R41) పారా పెద్ద శ్రీను (age55) S/o జానకి రాములు, వ్యవసాయం R/o రామదాసు బావి సెంటర్,పమిడిపాడు గ్రామం, నరసరావుపేట మండలం,జెసిజెసి, పల్నాడు జిల్లా.
R42) పారా అమరయ్య (age 55) S/o వెంకటేశ్వర్లు, వ్యవసాయం R/o రామదాసు బావి సెంటర్,పమిడిపాడు గ్రామం, నరసరావుపేట మండలం,జెసిజెసి, పల్నాడు జిల్లా.
R43) జలసూత్రపు మహాలక్ష్మి (age 55) w/o రాములు, గృహిణి R/o ఆంజనేయ స్వామి ఆలయం వద్ద,పమిడిపాడు గ్రామం, నరసరావుపేట మండలం,జెసిజెసి, పల్నాడు జిల్లా.
R44) మోడెపల్లి సురేంద్ర (age 40) S/o కోటేశ్వరరావు, కాకతీయ జ్యువెల్లరీస్, నరసరావుపేట పట్టణం & మండలం,జెసిజెసి, పల్నాడు జిల్లా.
R45) కటమాల బాలగాంధీ, (age40) S/o చెన్నయ్య, ఫైనాన్స్ వ్యాపారం R/o D.No 11-2-22,నవోదయ నగర్, నరసరావుపేట పట్టణం & మండలం,జెసిజెసి, పల్నాడు జిల్లా.
R46) చిన్నంశెట్టి నాగేశ్వరరావు (age 35) S/o శేషయ్య, వ్యవసాయం R/o చల్లగుండ్ల గ్రామం, నకరికల్లు మండలం,జెసిజెసి, పల్నాడు జిల్లా.

పై నెంబర్ ఐపిలో పిటిషనర్ ఇందలి రెస్పాండెంట్స్ వద్ద నుండి చేసిన అప్పు బాకీలు తీర్చలేని పరిస్థితుల్లో ఉండి పై నెంబర్ ఐపి లో ఇన్సాల్వెంటు పర్సన్ గా డిక్లేర్ చేయమని పై నెంబర్ ఐపి దాఖలు చేసి ఉన్నారు. సదరు ఈ ఐపి లో చూపబడిన రెస్పాండెంట్స్ కాక ఇంకా ఎవరికైనా పిటీషనర్ డబ్బు బాకీ ఉన్న యెడల ఈ పేపర్ నోటీసు ద్వారా పై కోర్టు వారి ఎదుట ది. 18-06-2024 న ఉదయం 10:30 ని.లకు పై కోర్టు వారి ఎదుట స్వయంగా కానీ న్యాయవాది ద్వారా కానీ హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని ఎడల మీ పరోక్షమందు విచారించి తీర్మానించబడును.

ఇట్లు.
కాశిమల్ల పిచ్చయ్య, న్యాయవాది, నరసరావుపేట, పల్నాడు జిల్లా.
సెల్. నెం.9949843812.

మహారాజశ్రీ మార్కాపురం సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
ఐ.పి. 64/2023

సుంకరి వెంకటశివ .... పిటీషనర్
వర్సెస్
కోల శ్రీనివాసరావు అలియాస్ పాండు మరియు ఇతరులు .... రెస్పాండెంట్లు

టు,
కోల శ్రీనివాసరావు, అలియాస్ పాండు
తండ్రి: తెలీయదు, వయసు: 50 సం॥
హిందూ, వ్యాపారం,
నివాసం: కొప్పుకొండ గ్రామం,
వినుకొండ మండలం, పల్నాడు జిల్లా.

నోటీసు

పై నెంబరు గల ఐ.పి.లో నీకు ఎన్ని పర్యాయములు నోటీసులు పంపిననూ జారీ కాబడియుండలేదు. కావున శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం తెలియజేయునది ఏమనగా తేదీ: 25-06-2024న ఉదయం 10:30 గంటలకు నీవు స్వయముగా కానీ లేదా వకీలు ద్వారా కానీ హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనేది. లేని యెడల మీ పరోక్షమున తీర్మానించబడునని తెలియజేయడమైనది.

// కోర్టు వారి ఉత్తర్వులతో //
బత్తినేని వెంకటేశ్వర్లు
అడ్వకేట్, మార్కాపురం.

ఒంగోలు ఒకటవ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టులో
IA NO:753/2022
IN
OS NO:79/2022

షేక్ జానీభాషా ....పిటిషనర్
వర్సెస్
వల్లబరెడ్డి బాలకృష్ణ @ ఏడుకొండలు & ఇతరులు..
... రెస్పాండెంట్స్

To:
R17) తీయగూర గోపిరెడ్డి తండ్రి నాగేశ్వరరెడ్డి,
మైనర్ అయినందున rep by
తియగూర నాగేశ్వరరెడ్డి తండ్రి కృష్ణారెడ్డి
సర్వీసింగ్ పాయింట్ పోలీస్ స్టేషన్ వీధి,
రామాలయం దగ్గర, చిలకలూరిపేట

పై నెంబరు అప్పీలు లో ఐ.ఏ.నెంబరు :753/2022న, పర్చూరు సీనియర్ సివిల్ జడ్జి కోర్ట్‌వారు O.S.No.31/2007 లో ఇచ్చిన డిక్రీని స్టే చేయమని కోరినందున మీకు నోటీసు నిమిత్తం తేది: 26-06-2024 న ఉదయం 10 గంటల 30 నిముషములకు వాయిదా ఉన్నందున మీరు స్వయముగా గాని లేదా వకీలు ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరై తమ ఆక్షేపణలు తెలుపుకొనని యెడల మీ పరోక్షమందు విచారించి తీర్మానించ బడును.

// కోర్టు వారి అనుమతితో //

ఇట్లు
పులిపాక రఘురాం,
అడ్వకేట్
ఒంగోలు/బాపట్ల
Mob: 9849744524

CHANGE OF NAME

I, PALVADHI SRIDEVI R/o. Door. No. 10-4-103, Arundelpet, Opp. Annapurnamma Hospital, Palnadu (Dist). 522601, A.P. Hence I state That My Name has been Changed from **PALVADHI SRIDEVI** (My Old Name) to **SREE DEVI PALVADI** (My New Name)

బహిరంగ ప్రకటన

నా క్లయింటు గుంటూరు జిల్లా, మంగళగిరి పట్టణం సాకిన్ మంగళగిరి వాస్తవ్యులు ఎడ్లూరి కోటేశ్వరరావు, S/o లేటు జీవరత్నం నుండి సంజాయిషి పొంది యావన్మందికీ తెలియజేయునది ఏమనగా....

నా క్లయింటు తండ్రి జీవరత్నం 02-10-2005న మరణించియున్నారు. సదరు జీవరత్నం తన జీవిత కాలములో అనగా 2004వ సంవత్సరం జూలై నెల 5వ తేదీన ఒక వీలునామా రాసియున్నారు. సదరు వీలునామా ప్రకారం జీవరత్నం తన జీవితకాలంలో స్వార్జితంగా సంపాదించిన ఆస్తి పొలం ఎ.1.00 సెంట్లు (1 ఎకరం) మంగళగిరి సర్వే నెం. 149/2ఎ ఉన్న సదరు ఆస్తిని తన కుమారుడైన ఎడ్లూరి కోటేశ్వరరావు కు సర్వ హక్కుభుక్తములతో చెందజేస్తూ రాసిన వీలునామా ప్రకారం సదరు నా క్లయింటు ఎడ్లూరి కోటేశ్వరరావు సంపూర్ణ హక్కుభుక్తములతో అనుభవము లో ఉన్నారు. నా క్లయింటు సదరు సర్వే నెం. 149/2ఎలో యకరం పొలమును తన పేరిట మ్యూటేషన్ చేయించుకొనదలచి రెవిన్యూ రికార్డులు, పాసు పుస్తకములలో తన పేరు నమోదు చేయించుకొన దలచినారు.

సదరు పై నెంబరు ఆస్తిని నా క్లయింటు ఎడ్లూరి కోటేశ్వరరావు తన పేరిట మ్యూటేషన్ నోటీసు చేయించుకోదల్చినందున సదరు విషయమై ఎవరికైనా ఎటువంటి అభ్యంతరాలైనా ఉన్న ఎడల ఈ పబ్లిక్ నోటీసు ప్రచురితమైన 15 రోజులలోపు నా క్లయింటు గాని, దిగువ తెలిపిన ఫోను నెంబరుకుగాని ఆక్షేపణలు ఉన్న యెడల తెలియపర్చగలరు. దరిమిలా వచ్చు క్లెయిములు నా క్లయింటును బైండ్ చేయజాలవు. సదరు ఆస్తి నిష్పేచి ఆస్తిగా భావించి నా క్లయింటు వీలునామా రీత్యా సంక్రమించి తన హక్కుభుక్తములలో వున్న పైన పేర్కొన్న ఆస్తి రెవిన్యూ రికార్డులు, పాస్‌బుక్‌లు సంబంధిత ప్రభుత్వ రికార్డులలో మార్పు చేయించుకోగలరు.

మంగళగిరి
ది.10-06-2024

వి.రత్నప్రసాద్,
అడ్వకేట్
సెల్ నెం: 9848469959,
9885599685

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
మంగళగిరి తాడేపల్లి నగరపాలక సంస్థ
ఇ- ప్రొక్యూర్‌మెంట్ షార్టు టెండరు నోటీసు

ఆర్.ఓ.సి. నెం. 996/2024/ఇ1 — **తేది : 10-06-2024**
నిట్. నెం. 02/జె.టి.ఓ./2024-25

మంగళగిరి తాడేపల్లి నగరపాలక సంస్థ - సాధారణ నిధుల క్రింద ఈ దిగువ ఉదహరించిన పనికి ఈ దిగువ ఉదహరించిన తేదీల యందు ఇ-ప్రొక్యూర్‌మెంట్ ద్వారా టెండరు పిలువబడినది.

మొత్తము పనులు : 05 నెం.లు — **అంచనా వ్యయము : రూ.25.15 లక్షలు**
పని నెం : 01 నుండి 05 లకు :

1. టెండరు షెడ్యూల్ డౌన్‌లోడ్ కొరకు నిర్ణయించిన ప్రారంభతేది : ది.11-06-2024 ఉదయం గం.11-00 ల నుండి
2. టెండరు షెడ్యూల్ డౌన్‌లోడ్ కొరకు నిర్ణయించిన చివరితేది : ది.18-06-2024 ఉదయం గం.11-00 ని.ల వరకు
3. ప్రైస్ బిడ్ తెరచు తేది : ది.18-06-2024 మధ్యాహ్నం గం. 02-00 ని.లకు

మిగతా వివరములకు ఇ-ప్రొక్యూర్మెంట్ వెబ్‌సైట్ http://www.apeprocurement.gov.in చూడగలరు.
మొబైల్ నెం. 98499 07303

ఇట్లు
సం/- కమీషనరు,
మంగళగిరి తాడేపల్లి నగరపాలక సంస్థ

బహిరంగ ప్రకటన

నా క్లయింటు అయిన తుమ్మలగుంట లుముంబారాజు తండ్రి (లేటు)వందనం రెసిడెన్సీ. 4వ లైను, ఏ.టి. అగ్రహారం, గుంటూరు వారి సంజాయిషీ పొంది యావన్మందికి తెలియజేయునది ఏమనగా.

నా క్లయింటు తన యొక్క ఆస్థికి సంబంధించిన ఒరిజినల్ దస్తావేజులు **ద.నెం.1251/2008 మరియు 5355/2008** లను తీసుకొని **ది.07-06-2024** న ఆటోలో నల్లపాడు రిజిస్ట్రారు ఆఫీసు కి వెళ్ళుచుండగా మార్గం మధ్యలో సదరు ఒరిజినల్ దస్తావేజులు గల బ్యాగు పోయినది. కావున సదరు ఒరిజినల్ దస్తావేజులు గల బ్యాగు ఏవరికైనా దొరికినచో తెచ్చి యివ్వగలరు. ఒరిజినల్ బ్యాగు తెచ్చి యిచ్చిన వారికి తగు పారితోషికం యివ్వబడును.

ఇట్లు
యడ్లపల్లి ప్రసాద్, న్యాయవాది,
గుంటూరు, సెల్ నెం.9848710125,
టి.లుముంబారాజు(పార్టీ),
సెల్ నెం.9063708448.

IN THE COURT OF THE II ADDL. DISTRICT JUDGE, GUNTUR.
I.A. no. 1302/2023 in O.S. 141/2023

Between :
I.Padigala Reddy ... Petitioner / Plaintiff
Vs
M/s. Subramanyeswara Swamy Rice Mill. Rep by its Managing Partner, Udatha Peddanna & Others
.... Respondents / Defendants

To,
D4:- Udatha Balaji, S/o Narasaiah, Partner M/s Subramanyeswara Swamy Rice Mill, R/o D.No. 1-8-19, Janda Chettu Bazar, Gujjanagundla, Guntur.
D5 :- Udatha Venkata Ramana, W/o Late Nageswara Rao, Partner, M/s Subramanyeswara Swamy Rice Mill, R/o D.No. 1-8-19, Janda Chettu Bazar, Gujjana gundla, Guntur.

పై నెంబరు దావాలో 4,5 ప్రతివాదులకు సమన్లు నిమిత్తం పేపరు పబ్లికేషను ద్వారా తెలియజేయమని కోర్టువారు ఉత్తర్వులు ఇచ్చియున్నారు. కావున పైన ఉదహరించిన ప్రతివాదులు ది. 18-6-2024న ఉదయం 10-30 గం.లకు పై కోర్టువారి ఎదుట హాజరై తమకు గల ఆక్షేపణలు తెలుపుకొన వలసినది. లేనియెడల మీ పరోక్షమున తీర్మానించబడును.

వి.బ్రహ్మారెడ్డి,
వాది తరపు అడ్వకేట్,
సెల్ : 9866448668

ఒంగోలు ఒకటవ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టులో
A.S NO:79/2022

షేక్ జానీభాషా .... అప్పిలెంట్
వర్సెస్
వల్లబరెడ్డి బాలకృష్ణ @ ఏడుకొండలు & ఇతరులు
.... రెస్పాండెంట్స్

To
R17) తీయగూర గోపిరెడ్డి తండ్రి నాగేశ్వర రెడ్డి, మైనర్ అయినందున rep by తియగూర నాగేశ్వర రెడ్డి తండ్రి కృష్ణారెడ్డి సర్వీసింగ్ పాయింట్ పోలీస్ స్టేషన్ వీధి రామాలయం దగ్గర, చిలకలూరిపేట

O.S.No.31/2007 పర్చూరు సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు వారు ఇచ్చిన జడ్జిమెంట్ మరియు డిక్రి మీద అప్పిలెంట్ పై నెంబరు న మీ పై అప్పిలు చేయగా మీకు నోటీసు నిమిత్తం తేది: 26-06-2024 న ఉదయం 10 గంటల 30 నిముషములకు వాయిదా ఉన్నందున మీరు స్వయముగా గాని లేదా వకీలు ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరై తమ ఆక్షేపణలు తెలుపుకొనని యెడల మీ పరోక్షమందు విచారించి తీర్మానించబడును.

// కోర్టు వారి అనుమతితో //

ఇట్లు
పులిపాక రఘురాం,
అడ్వకేట్
ఒంగోలు/బాపట్ల
Mob: 9849744524



వైద్యసిబ్బందితో శిబిరం వద్ద మాట్లాడుతున్న పల్నాడు జిల్లా వైద్యారోగ్య శాఖాధికారి డాక్టర్ రవి

డయేరియా ప్రాంతంలో వైద్యశిబిరం

ప్రజాశక్తి - రెంటచింతల

మండల కేంద్రమైన రెంటచింతలలోనే వడ్డెర బావి సెంటర్లో డయేరియాతో ఒకరు చనిపోయిన నేపథ్యంలో ఆ ప్రాంతాన్ని జిల్లా వైద్యాధికారి డాక్టర్ రవి సోమవారం పరిశీలించారు. సైడ్ కాల్వను పరిశీలించి అందులో నీటి పైపులు ఉండటాన్ని డయేరియా ప్రబలడానికి కారణంగా గుర్తించారు. స్థానిక ప్రాథమిక వైద్యాధికారి కృష్ణారెడ్డితో కలిసిస్థానిక పరిస్థితులపై విచారణ చేశారు. వైద్యశిబిరం ఏర్పాటు చేయించారు. ఇప్పటికే ప్రైవేటు ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్న ఆత్మకూరు లక్ష్మయ్య, యామర్తి తిరుపతమ్మ, ఆమె కుమార్తె హవేలి ఆరోగ్య పరిస్థితి గురించి వివరాలు తెలుసుకున్నారు.



గ్రామంలో బందోబస్తు విధుల్లో పోలీసులు

టిడిపి-వైసిపి ఘర్షణతో పోలీస్ పికెట్

ప్రజాశక్తి - బెల్లంకొండ

మండలంలోని మన్నేసుల్తాన్ పాలెంలో ఆదివారం రాత్రి టిడిపి, వైసిపి గ్రూపుల మధ్య జరిగిన ఘర్షణలో గ్రామానికి చెందిన వైసిపి నాయకుడు స్వల్పంగా గాయపడ్డారు. ఆయన్ను గుంటూరులోని ఓ హాస్పిటల్‌కు తరలించారు. విషయం తెలుసుకున్న బెల్లంకొండ ఎస్ఐ ఎస్.రాజేష్ గ్రామంలో పోలీస్ పికెట్ ఏర్పాటు చేశారు.



ఘర్షణలో గాయపడ్డ వైసిపి నాయకుడు

లోకేష్ ను కలిసిన మాజీ మేయర్

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌ను ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ కుమారుడు, గుంటూరు మాజీ మేయర్ కన్నా నాగరాజు సోమవారం కలిశారు. ఉండవల్లిలోని నారా లోకేష్ నివాసంలో కలిసి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు.



ఉపాధి హామీ చట్టం రక్షణ కోసం పోరాటాలు

కూలీలకు వ్యవసాయ కార్మిక సంఘం పిలుపు- పని ప్రదేశాల సందర్శన

ప్రజాశక్తి - క్రోసూరు

ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేస్తున్న బిజెపి నేతృత్వంలోనే ఎన్‌డిఎ ప్రభుత్వం కేంద్రంలో మరోసారి అధికారంలోకి వచ్చిందని, ఈ నేపథ్యంలో ఈ చట్టాన్ని కాపాడుకోవడానికి కూలీలంతా ఐక్య పోరాటాలకు సన్నద్ధమవ్వాలని వ్యవసాయ కార్మిక సంఘం పల్నాడు జిల్లా కార్యదర్శి జి.రవిబాబు పిలుపునిచ్చారు. మండలంలోని నాగవరం గ్రామంలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పని ప్రదేశాలను వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు సోమవారం సందర్శించారు. కూలీలతో మాట్లాడి వారి సాదకబాధలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా



అధికారులతో కలిసి మస్టర్‌ను పరిశీలిస్తున్న నాయకులు

రవిబాబు మాట్లాడుతూ వ్యవసాయ పనుల్లేని రోజుల్లో కూలీలకు ఆదరవుగా ఉన్న ఉపాధి హామీ చట్టానికి మోడీ ప్రభుత్వం నిధుల కోత విధిచిందన్నారు. కూలీలకు కల్పిస్తున్న అనేక సదుపాయాలనూ నిలిపేసిందని చెప్పారు. వేసవికాలం అలవెన్స్, మజ్జిగ, తాగునీళ్లు, పనుముట్లకు అలవెన్స్ ఇచ్చేవారని, ప్రమాదాలు జరిగితే తక్షణ వైద్యం కోసం ప్రథమ చికిత్స కిట్, నీడ కోసం టెంట్లు తదితర సౌకర్యాలు ఉండేవని తెలిపారు. వాటిని మోడీ ప్రభుత్వం తొలగించడంతోపాటు ఆచరణ వీలుకాని, కూలీలకు ఇబ్బందికరంగా ఉండే కొత్త నిబంధనలు తెచ్చిందని వివరించారు. ప్రస్తుతం వ్యవసాయంలో వచ్చిన మార్పుల వల్ల వంద రోజుల పని దినాలు కూడా చాలని పరిస్థితి వచ్చిందిన, ఈ క్రమంలో ఏడాదిలో ఒక్కొక్క జాబ్ కార్డుకు 200 పనిదినాలతోపాటు రోజువారి కూలి రూ.500 ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇందుకోసం జరిగే పోరాటాల్లో కూలీలు కలిసి రావాలన్నారు. కార్యక్రమంలో రైతు సంఘం మండల కార్యదర్శి సయ్యద్ హుస్సేన్, ఉపాధి హామీ మెట్లు సయ్యద్ సైదా, వీరబాబు పాల్గొన్నారు.

నీట్ ర్యాంకర్ మల్లికార్జునరావుకు సన్మానం

ప్రజాశక్తి - వినుకొండ

వినుకొండలోని గుడ్ షెఫర్డ్ పాఠశాలలో చదివిన విద్యార్థి ఎస్.మల్లికార్జునరావు ఇటీవల కేంద్ర ప్రభుత్వం నిర్వహించిన నీట్ పరీక్షలు ఆల్ ఇండియా ర్యాంక్ 798 సాధించినందుకు అభినందన సభను సోమవారం ఏర్పాటు చేశారు. స్కూల్ డైరెక్టర్ డాక్టర్ ఇన్నరెడ్డి మాట్లాడుతూ ఎస్.మల్లికార్జునరావు వినుకొండలో రైల్వేపేటలో నివాసముంటున్న శ్రీనివాసరావు, ఎల్లమ్మ దంపతుల కుమారుడని, తమ పాఠశాలలో 2017లో ఆరవ తరగతిలో చేరారని తెలిపారు. పాఠశాల నిర్వహించే పరీక్షల్లో ఉత్తమమైన మార్కులు సాధిస్తూ 2021లో పదవ తరగతి పూర్తి చేశారని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ఇటీవల నిర్వహించిన నీట్ పరీక్షలో 24 లక్షల మంది పాల్గొనగా మల్లికార్జున 720 మార్కులకు గాను 706 మార్కులు సాధించి ఆలిండియా 798వ ర్యాంకు సాధించారని తెలిపారు. లక్ష్యాలను సాధించడానికి ఆర్థిక సమస్యలు అడ్డు కావుని తెలియజేసిన విద్యార్థి అని



సత్కారం పొందుతున్న ర్యాంకర్ మల్లికార్జునరావు, తల్లిదండ్రులు

అభినందించారు. నీట్ ఎగ్జామ్‌కి సంబంధించిన పుస్తకాలను తమ పాఠశాల లైబ్రరీలో అందుబాటులో ఉంచామన్నారు. మరొక డైరెక్టర్ కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ మంచి ఫలితాలు సాధిస్తున్న విద్యార్థులకు ఆర్థికంగా తోడ్పడుతామని చెప్పారు. స్కూల్ ప్రిన్సిపల్ లక్ష్మీ సునీత మాట్లాడుతూ మల్లికార్జున చదువులోతోపాటు క్రీడల్లోనూ రాణించేవాడన్నారు. అనంతరం మల్లికార్జునరావు, తల్లిదండ్రులను సత్కరించారు.



మాచర్లలో భారీగా షిఫ్ట్ అయిన ఓటర్లు

44,277 మంది వైసిపి నుండి టిడిపి వైపునకు - అందుకే వైసిపికి ఘోర పరాజయం

ప్రజాశక్తి - మాచర్ల

మాచర్ల నియోజకవర్గం టిడిపి, వైసిపి పార్టీల మధ్య పోటాపోటీగా ఉండే నియోజకవర్గం. ఏ పార్టీ గెలిచినా 10 వేలు లోపు మోజారిటీతో విజయం సాధిస్తుంటారు. 2004 వైఎస్ రాజశేఖర్‌రెడ్డి హయాంలో ఒక్కసారి కాంగ్రెస్ ప్రభంజనంలో 30 వేల మోజారిటీ రికార్డు నమోదైంది. ఆ తరువాత 2019 ఎన్నికలలో జగన్ హవాలో 22 వేల ఓట్ల తేడాతో వైసిపి విజయం సాధించింది. 2019 ఎన్నికలలో వైసిపికి టిడిపికి మధ్య ఓట్ల తేడా 10.33 శాతంతో 21,918గా ఉంది. 2019 అసెంబ్లీ ఎన్నికల్లో 2,12,140 ఓట్లు పోలవ్వగా టిడిపికి 88,488 (41.71 శాతం) వైసిపికి 1,10,406 (52.04 శాత) ఓట్లు సాధించారు. 2024లో 2,20,099 ఓట్లు పోలవ్వగ, టిడిపికి 1,22,413 (55.62 శాతం), వైసిపికి 89,095 (40.48 శాతం) ఓట్లు వచ్చాయి. 15.14 శాతంతో 33,318 ఓట్ల మోజారిటీని టిడిపి కైవసం చేసుకుంది. ఒక్కసారిగా పెద్ద మొత్తంలో 44,277 మంది ఓటర్లు షిఫ్ట్ ఆవ్వటంతో ఈ మేరకు స్థానిక నాయకత్వంపైన వ్యతిరేకతగా స్థానికులు భావిస్తున్నారు.

పిడుగురాళ్లలో 29న జాతీయ లోక్ అదాలత్

ప్రజాశక్తి-పిడుగురాళ్ల

స్థానిక జూనియర్ సివిల్ జడ్జి కోర్టు నందు ఈ నెల 29వ తేదిన మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో జాతీయ లోక్ ఆదాలత్ నిర్వహిస్తామని చైర్మన్, సివిల్ జడ్జి మురళి గంగాధర్‌రావు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. పిడుగురాళ్ల కోర్టు పరిధిలోని కక్షిదారులు రాజీ పడదగిన క్రిమినల్, సివిల్ కేసులు, చెక్ బౌన్స్ కేసులు, కుటుంబ తగాదాలు, ప్రీ లిటిగేషన్ కేసులను పరిష్కరించుకోవాలని సూచించారు. డబ్బు, సమయం వృథా కాకుండా ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని కోరారు.

పలు నామినేటెడ్ పదవులకు వైసిపి నాయకుల రాజీనామా

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

సత్తెనపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పదవికి పెండెం బాబురావు సోమవారం రాజీనామా చేశారు. పెండెం బాబురావు 2023 ఫిబ్రవరి 26న చైర్మన్‌గా నియమితులయ్యారు. వైసిపి ప్రభుత్వం మారి టిడిపి అధికారంలోకి వచ్చిన నేపథ్యంలో బాబురావు తన పదవికి రాజీనామా చేశారు.

ప్రజాశక్తి-ఈపూరు

సార్వత్రిక ఎన్నికల్లో వైసిపి పరాజయం చెందటంతో మండలంలోని ఈపూరు, అంగలూరు పిఎసిఎస్‌ల డైరెక్టర్లు సోమవారం రాజీనామా చేశారు. ఈపూరు పిఎసిఎస్‌లో గోలి ఏడుకొండలు, కాకనబోయిన శ్రీనివాసరావు, అంగలూరు పిఎసిఎస్‌లో రామస్వామి, పి.వెంకటరెడ్డి డైరెక్టర్ పదవులకు రాజీనామాలు చేసినట్లు ఆయా పిఎసిఎస్‌ల కార్యదర్శులు తెలిపారు.



అనుమతులున్న విత్తనాలే అమ్మండి

ప్రజాశక్తి - వినుకొండ : ప్రభుత్వ అనుమతులున్న కంపెనీల విత్తనాలు మాత్రమే విక్రయించాలని వ్యాపారులకు ఇన్‌ఛార్జి ఎడిఎ శ్రీధర్‌రెడ్డి స్పష్టం చేశారు. పట్టణంలోని విత్తన దుకాణాల్లో ఆయన సోమవారం తనిఖీలు చేశారు. ఎంఆర్‌పి ధరలకు మించి విక్రయించొద్దని, నిబంధనలు మీరితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

రైల్లో నుంచి జారీ పడి ఉపాధ్యాయుడు

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్



రైలు నుండి జారిపడి ఉపాధ్యాయుడు మృతి చెందిన ఘటన మండలంలోని గుడిపూడి స్టేషన్ సమీ పంలో ఆదివారం రాత్రి జరిగింది. సత్తెనపల్లి పట్టణానికి చెందిన షేక్ ఆదంషఫీఉల్లా (49) పిడుగు రాళ్ల మండలం బ్రాహ్మణపల్లిలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పనిచేశారు. ఏడాది క్రిత బాలికపై అఘాయిత్యానికి పాల్పడ్డారనే ఆరోపణలతో సస్పెండ్ అయ్యారు. ఈ క్రమంలో ఆదివారం గుంటూరు నుండి మాచర్ల ప్యాసింజర్ రైల్లో సత్తెనపల్లి వస్తున్న షఫీఉల్లా ప్రమాదవశాత్తు రైల్లో నుంచి జారీ పడి మృతి చెందాడు. మృతునికి భార్య షేక్ నజీర్ బేగం, ఇద్దరు కుమారులున్నారు. రైల్వే పోలీసులు కేసు నమోదు చేశారు. షఫీఉల్లా మృతిపై పలువురు ఉపాధ్యాయులు సంతాపం ప్రకటించారు.

వీధి దీపాల సమస్య పరిష్కారానికి కార్యాచరణ : కమిషనర్

ప్రజాశక్తి-గుంటూరు

గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలోని వీధిదీపాలు అన్నీ వెలిగేలా చర్యలు తీసుకోవాలని, వీధి దీపాలకు సంబదించి ప్రజల నుండే అందే ఫిర్యాదులు 48 గంటల్లో పరిష్కారం చేయడానికి ఇంజినీరింగ్ అధికారులు కార్యాచరణ సిద్ధం చేసుకోవాలని నగర కమిషనర్ కీర్తి చేకూరి స్పష్టం చేశారు. సోమవారం కమిషనర్ చాంబర్‌లో నగరంలో వీధిదీపాలు, త్రాగునీటి సరఫరా, అవుట్‌ఫాల్ డ్రైన్లలో పూడికతీత పనులు తదితర అంశాలపై ఎస్.ఈ., ఈఈలతో ప్రత్యేక సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ జిఎంసి పరిధిలోని డివిజన్ల వారీగా ప్రతి వీధిలోని వీధి దీపాలు తప్పనిసరిగా వెలిగేలా ఇంజినీరింగ్ అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వీధి దీపాల మరమ్మతులు, అవసరమైన మెటీరియల్ కోసం ప్రతిపాదనలను సిద్ధం చేసి, ఎస్.ఈ. క్షేత్ర స్థాయిలో పరిశీలించి తమకు పంపాలన్నారు. జిఎంసి ప్రధాన కార్యాలయంలోని కంప్లైంట్ సెల్‌కి అందే ఫిర్యాదులు, వాటి వివరాలను ప్రతి రోజు తమకు నివేదిక ఇవ్వాలన్నారు. నగరంలో ప్రతి రిజర్వాయర్ నిర్దేశిత షెడ్యూల్ మేరకు శుభ్రం చేయాలని, త్రాగునీటి సరఫరాలో కలుషిత నీటి సరఫరాపై అందే ఫిర్యాదుల పట్ల తక్షణ స్పందన ఉండాలన్నారు. ఏఈల వారీగా ఎమినిటి కార్యదర్శులు త్రాగునీటి సరఫరా సమయాల్లో నమూనాలు తీసి గ్రూప్‌లో పోస్ట్ చేయాలన్నారు. ప్రస్తుతం వర్షాల సీజన్ ప్రారంభం అయినందున వర్షం నీరు ఎక్కడా నిల్వ ఉండకుండా ఏఈలు పర్యవేక్షణ చేయాలన్నారు. నగరంలోని ప్రధాన ఔట్ ఫాల్ డ్రైన్ల జరుగుతున్న పూడికతీత పనులను ఈఈ లు నేరుగా పరిశీలించాలన్నారు. పూడిక సంపూర్ణంగా తీయక పోతే రానున్న వర్షాలకు డ్రైన్ లు పొంగి సమస్యలు వస్తాయన్నారు. పూడిక తీస్తున్న ప్రాంతాల్లో ముందు, తర్వాత ఫొటోలు గ్రూప్ లో పోస్ట్ చేయాలన్నారు. పూడిక తీసే ప్రాంతాల్లో ఏమైనా ఆక్రమణలు ఉంటే పట్టణ ప్రణాళిక అధికారులతో సమన్వయం చేసుకోవాలన్నారు. సమావేశంలో ఎస్.ఈ. శ్యామ్ సుందర్, ఈఈలు సుందర్రామిరెడ్డి, కొండారెడ్డి, కోటేశ్వరరావు, శ్రీనివాస్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న నగర కమిషనర్ కీర్తి చేకూరి

ఆశా వర్కర్స్ సమస్యలపై డిఎంహెచ్ఓకు వినతి

ప్రజాశక్తి-గుంటూరు

స్థానిక జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కార్యాలయంలో ఆశా వర్కర్ల సమస్యలపై సోమవారం డిఎంహెచ్ఓ డాక్టర్ కె.విజయలక్ష్మి గ్రీవెన్స్‌డే నిర్వహించారు. ఈ సందర్భంగా ఏపీ ఆశా వర్కర్స్ యూనియన్ (సిఐటియు) జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లాలోని ఆశా వర్కర్ల సమస్యలను అధికారుల దష్టికి తీసుకువెళ్లారు. వాటిపై డిఎంహెచ్ఓ స్పందిస్తూ ఆశా వర్కర్లు ఫీల్డ్ వర్క్ చేసేందుకు నియమించామని, సబ్ సెంటర్లు, వెల్నెస్ సెంటర్లు, గ్రామ, వార్డు సచివాలయంలో డ్యూటీలు చేయటానికి కాదని తెలియజేశారు. ఇందుకు విరుద్ధంగా ఎవరూ ఆశా వర్కర్లను ఉదయం 9నుండి సాయంత్రం 4 గంటల వరకు వివిధ ఆఫీసులలో డ్యూటీలు చేయించరాదని స్పష్టం చేశారు. వ్యాక్సిన్ బాక్స్‌లను ఆశా వర్కర్ల చేత తెప్పించడం, తిరిగి పంపించడం లాంటివి చేయకూడదన్నారు. ప్రభుత్వం ఇచ్చిన సెల్ ఫోన్లలోనే ఈ ఆశా యాప్‌లో ఉన్న విధులు ఆశాలు నిర్వహించాలని స్పష్టం చేశారు. అదనపు పనులు, అదనపు రికార్డులు రాయటం ఆశా వర్కర్లతో చేయించరాదని, దీనిపై తగు ఉత్తర్వులు ఇస్తామని తెలిపారు. ప్రభుత్వం రికార్డులు ఇచ్చే వరకు ఆశా వర్కర్లు వేల రూపాయలు ఖర్చు చేసి రికార్డులు కొనాల్సిన అవసరం లేదని, ఈలోగా వారు చేసిన పని నమోదు చేసుకునేందుకు ఒక బుక్ నిర్వహించాలని సూచించారు. యాప్‌లలో కొన్ని సవరణలు చేసేందుకు రాష్ట్ర అధికారుల దష్టికి తీసుకు వెళతామని, ఇంతకు ముందే మంజూరైన ఆశా వర్కర్ల పోస్టులు రిటైర్మెంట్ గానీ, చనిపోయిన ఖాళీలు భర్తీ చేసేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా గౌరవాధ్యక్షులు వై.నేతాజీ, జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కే.లక్ష్మి, కే.జ్యోతి, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పి.ధనలక్ష్మి జిల్లా నాయకులు రేణుక, టాన్యా, టి.ధనలక్ష్మి, ప్రమీల, సుశీల తదితరులు పాల్గొన్నారు



డిఎంహెచ్ఒకు వినతిపత్రం ఇస్తున్న ఆశాలు, నాయకులు



చంద్రబాబును కలిసిన ఎమ్మెల్యే నశీర్

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి :తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడును ఉండవల్లి నివాసంలో తూర్పు ఎమ్మెల్యేగా ఎన్నికయిన మొహమ్మద్ నసీర్ సోమవారం కలిసి శుభాకాంక్షలు తెలియ జేశారు. ఈ సందర్భంగా గుంటూరు తూర్పు నుండి 32 వేల ఆదిక్యంతో గెలుపొందిన మొహమ్మద్ నసిర్ కి చంద్రబాబు అభి నందనలు తెలియజేశారు. నసీర్ మాట్లాడుతూ ఐదు సంవత్సరాలుగా వైసిపి ఎన్ని ఇబ్బందులు పెట్టిన చంద్రబాబు నాయుడు స్ఫూర్తితో పార్టీకి వెన్నంటే నిలబడి కార్యకర్తలు నాయకులు తనను ఈ స్థాయిలో నిలబెట్టారని అన్నారు. చంద్రబాబు లాంటి అలుపెరుగని పోరాట యోధుడిని అవమానించి అక్రమ కేసులు పెట్టి అరెస్ట్ చేయించి చేసిన రోజే వైఎస్ జగన్ వారి గొయ్యి వారు తొవ్వుకున్నారని ఇంకా వారి తప్పు వారు గ్రహించక పోతే భారీ మూల్యం చెల్లించుకుంటారని నసీర్ అన్నారు.

న్యూరో సర్జరీకి రెండు వార్డులు

సూపరింటెండెంట్ డాక్టర్ కిరణ్ కుమార్

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

ప్రభుత్వ ఆసుపత్రిలో న్యూరో సర్జరీ విభాగానికి రెండు ప్రత్యేక వార్డులను కేటాయించామని సూపరింటెండెంట్ డాక్టర్ కిరణ్ కుమార్ అన్నారు. సోమవారం న్యూరో సర్జరీ ఐ సి యు ను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా డాక్టర్ కిరణ్ కుమార్ మాట్లాడుతూ గతంలో న్యూరో సర్జరీ ఐ సి యు లో కేవలం 10 పడకలు మాత్రమే ఉండేవని గుర్తు చేశారు. ఇదే వార్డు లో నర్సింగ్ కూర్చునేందుకు సరైన వసతి లేదన్నారు. అరకొర వసతులు ఉన్నాయని దీనివల్ల రోగులు ఇబ్బందులు పడ్డారు. ఈ పరిస్థితి గమనించి వెంటనే ప్రత్యేకంగా రెండు న్యూరో సర్జరీ ఐసియు లుగా అందుబాటులో తీసుకుని వచ్చామని ఆయన చెప్పారు. నెఫ్రో ఐ సి యు న్యూరో సర్జరీ పోస్ట్ ఆపరేటివ్ వార్డు గా, ఆర్ ఐ సి యు న్యూరో సర్జరీ ట్రామా వార్డుగా అందుబాటులో తెస్తున్నామని ఆయన తెలిపారు. న్యూరో ట్రామా ఐ సి యు లో 18 పడకల ను, నర్సింగ్ కౌంటర్ ను నూతనంగా తీర్చిదిద్దుతున్నామని ఆయన చెప్పారు. అదేవిధంగా సెంట్రల్ ఎ సి ని కూడా ఏర్పాటు చేస్తున్నామని ఆయన చెప్పారు. ప్రతీ పడక వద్ద వెంటిలేటర్లు, మానిటర్లు ఏర్పాటు చేస్తున్నామని ఆయన చెప్పారు. తలకు దెబ్బలు తగిలి వస్తున్న కేసులు ఎక్కువగా వస్తున్నాయని అందువల్ల న్యూరో ట్రామా ఐ సి యు ను తీర్చి దిద్దుతున్నామని ఆయన చెప్పారు. ఆసుపత్రి ని బాగు చేసేందుకు ఆసుపత్రి లో పని చేసే సిబ్బందితో స్వచ్ఛ భారత్‌లో భాగంగా చేస్తున్నామని ఆయన చెప్పారు. దానిలో భాగంగా 20 స్టూల్ కు రంగులు వేసినట్లు ఆయన చెప్పారు. అన్నీ వార్డు లలో సిబ్బంది తమ సొంత ఇంటి పని మాదిరిగా స్వచ్ఛందంగా పని చేస్తున్నారని ఆయన తెలిపారు.



గజల్స్ సాహిత్య ప్రక్రియలో మల్లేశ్వరి విశిష్టత

ప్రజాశక్తి-గుంటూరు

తెలుగు సాహిత్య ప్రక్రియలో శ్రావ్యంగా తన 800 గజల్స్ కావ్యాల రచనలు పదికి పైగా పుస్తకాలు రచించడం ద్వారా ఖండాంతర ఖ్యాతిని ఆర్జించారని సారస్వత కళానిధి డాక్టర్ వెలుఓలు నాగరాజ్యలక్ష్మి అన్నారు. సోమవారం స్థానిక బృందావన్ గార్డెన్స్, శ్రీవెంకటేశ్వరస్వామి దేవస్థానం, పద్మావతి కళ్యాణ వేదికపై ఆంధ్రప్రదేశ్ సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ మహిళా విభాగం, రాజా వాసిరెడ్డి ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో రాజా వాసిరెడ్డి మల్లేశ్వరి రచించిన వలపు, కలికి, అనే గజళ్ళ సంపుటాల (మూడు పుస్తకాల) ఆవిష్కరణ సభ నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న డాక్టర్ నాగరాజ్యలక్ష్మి మాట్లాడుతూ బిందువులో సింధువును ఇముడ్చుకున్నట్లు గజల్స్ సాహిత్యం ఉంటుందన్నారు. ఆధునిక తెలుగు సాహిత్యంలో పారసి, ఉర్దూల నుండి తెలుగు కవులు డాక్టర్ దాశరధి డాక్టర్‌సి నారాయణరెడ్డి దిగ్గజాల కలాల నుండి గజల్స్ సాహిత్యం ప్రఖ్యాతిగాంచిందన్నారు. సభకు అధ్యక్షత వహించిన డాక్టర్ తూనుగుంట్ల రాధాబాయి మాట్లాడుతూ గజల్స్ రచనల ద్వారా డాక్టర్ మల్లీశ్వరి తెలుగు సాహిత్యం ద్వారా కీర్తి ప్రతిష్టలు గడిచారన్నారు. దేవస్థానం అధ్యక్షులు చిట్టిపోతు మస్తానయ్య జ్యోతి ప్రజ్వలన చేయగా, వి.లక్ష్మీభవాని పుస్తకాల పరిచయం చేశారు. పి.శాంతినిర్మల తన గజల్స్ పాటలతో అలరించారు. కార్యక్రమంలో డాక్టర్ ఎం.లలితకుమారి, డాక్టర్ సిహెచ్ సుశీలమ్మ, పలువురు గజల్స్ సాహిత్య అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.



పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న నాగరాజ్యలక్ష్మి, తదితరులు



తనిఖీ చేస్తున్న అధికారులు

విత్తన షాపుల్లో వ్యవసాయాధికారులు తనిఖీ

ప్రజాశక్తి-గుంటూరు

గుంటూరు వ్యవసాయ సంచాలకులు యం.సునీల్ సోమవారం రాజాగారితోటలోని శ్రీరామ సీడ్స్, కోస్టల్ సీడ్ హౌస్, విత్తన దుకాణాలలో తనిఖీలు నిర్వహించి, రికార్డులు పరిశీలించారు. స్టాకు రిజిస్టర్‌లోని స్టాకుకు గోడౌన్‌లోని స్టాక్‌ను పోల్చి పరిశీలించారు. ఎంఆర్‌పికి మించి విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని చెప్పారు. రైతులకు తప్పనిసరిగా బిల్లులు ఇవ్వాలన్నారు. బిల్లులపై అన్ని వివరాలు రాయాలన్నారు. కృస్టర్ కంపెనీ, వానపాముల కంపెనీ, అమర్ బయోటెక్, సదానంద్, విత్తనాల నమూనాలు సేకరించి, పరీక్ష నిమిత్తం ల్యాబ్‌కు పంపించారు.ఎడిఎ వెంట గుంటూరు అర్బన్, రూరల్ వ్యవసాయాధికారులు బి.అంజిరెడ్డి, ఐ.సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

నంబర్‌ప్లేటుపై లోకేష్ స్టిక్కర్లు

ప్రజాశక్తి-తాడేపల్లి

తాడేపల్లి, ఉండవల్లి సెంటర్, బైపాస్‌రోడ్డు ప్రాంతాల్లో యువకులు కొత్త పోకడ పోతున్నారు. తమ వాహనాలకు ఉన్న నెంబర్ ప్లేట్లను తీసివేసి మంగళగిరి ఎమ్మెల్యే తాలూకా అంటూ కొత్త నెంబర్ ప్లేట్లను బిగించి హల్‌చల్ చేస్తున్నారు. దానిపై టిడిపి సింబల్‌తో పాటు లోకేష్ స్టిక్కర్లను అంటిస్తున్నారు. ఎమ్మెల్యే తాలూకా వాహనం అంటే పోలీసులు ఆపరనే భావన యువకుల్లో నెలకొన్నట్లు కనిపిస్తుంది.





శేషారత్నం భౌతికకాయానకి నివాళిలర్పిస్తున్న సాంబిరెడ్డి తదితరులు

సిపిఎం అభిమాని శేషారత్నం కన్నుమూత

ప్రజాశక్తి-తెనాలిరూరల్

సిపిఎం అభిమాని, సీనియర్ నాయకులు తోట శివన్నారాయణ సతీమణి శేషారత్నం (70) అనారోగ్యంతో కన్నుమూశారు. సోమవారం ఖాజీపేటలో శేషారత్నం భౌతికకాయానికి సిపిఎం నాయకులు ములకా శివసాంబిరెడ్డి, తోట వెంకయ్య, తిరుమలశెట్టి వెంకయ్య, తోట శ్రీనివాసరావు, అప్పారావు, భూలక్ష్మి, వెంకటరమణ, శివ నాగేంద్రం, హనుమాయమ్మ తదితరులు నివాళులర్పించారు.శేషారత్నం కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈసందర్భంగా సిపిఎం సీనియర్ నాయకులు ములకా శివసాంబిరెడ్డి మాట్లాడుతూ దివంగత నాయకులు శివన్నారాయణ తెనాలి తాలూకా పార్టీ రైతు సంఘం నాయకులుగా పనిచేసేందుకు శేషారత్నం ఎంతగానో తోడ్పడ్డారని చెప్పారు. నాయకులను, కార్యకర్తలను ఎంతగానో ఆదరించే వారన్నారు. ఆమె మరణం పార్టీకి తీరనిలోటని అన్నారు. పార్టీ అభిమానులు బంధుమిత్రులు అశ్రునయనాల మధ్య అంత్యక్రియలను పూర్తి చేశారు.

అన్న క్యాంటీన్లను పునరుద్ధరిస్తాం : టిడిపి



విలేకర్లతో మాట్లాడుతున్న కొమ్మాలపాటి శ్రీధర్ తదితరులు

ప్రజాశక్తి - నరసరావుపేట

ఇప్పటివరకు రాష్ట్రంలో చీకట్లు కమ్ముకున్నాయని, ఇక నుండి వెలుగుల ఆంధ్రప్రదేశ్‌ని అందరం చూస్తామని టిడిపి పల్నాడు జిల్లా అధ్యక్షులు కొమ్మాలపాటి శ్రీధర్ అన్నారు. స్థానిక టిడిపి జిల్లా కార్యాలయంలో సోమవారం ఆయన విలేకర్లతో మాట్లాడారు. జిల్లాలో శాంతి భద్రతలు పర్యవేక్షణ కోసం ఇప్పటివరకు పోలీసులు బలంగా పనిచేశారని, పరిస్థితుల అదుపు కోసం చిన్న ఘటనలు జరిగినా కఠిన సెక్షన్ల కింద కేసులు నమోదు చేశారని చెప్పారు. జూన్ 12 నుండి రాష్ట్రంలో కొత్త ప్రభుత్వం పరిపాలన పేదల ఆకాంక్షలకు అనుగుణంగా ఉంటుందని అన్నారు. మత్తు పదార్థాలు లేకుండా చేస్తామని, వైసిపి ప్రభుత్వం మూసేసిన అన్న క్యాంటీన్లను పునరుద్ధరించి పేదల ఆకలి తీరుస్తామని చెప్పారు. పెండింగ్ ప్రాజెక్టుల పూర్తితోపాటు రాజధాని అమరావతి అభివృద్ధిని శరవేగంగా చేపడతామన్నారు. నూతన ప్రభుత్వంలో పవన్ కల్యాణ్ ముఖ్యపాత్ర పోషిస్తారని చెప్పారు. కార్యక్రమంలో నాయకులు కె.కిరణ్, కె.విజయకుమార్, వి.నరసయ్య, ఆర్.జగ్గారావు, డి.దాసరి ఉదయశ్రీ, జి.జనార్దన్‌బాబు పాల్గొన్నారు.

శరవేగంగా అమరావతి నిర్మాణం

ప్రజాశక్తి - చిలకలూరిపేట



చంద్రబాబు సంకల్పబలంతోనే అమరావతికి తిరిగి మంచి రోజులు వచ్చాయని, రాష్ట్ర ప్రజల కలల రాజధాని నిర్మాణం అతిత్వరలోనే పూర్తవుతుందని ఎమ్మెల్యే పత్తిపాటి పుల్లారావు అన్నారు. స్థానిక పండరిపురంలోని తన నివాసంలో సోమవారం ఆయన విలేకర్లతో మాట్లాడారు. అమరావతి నవనగరాలతో నాడు రైతులకు చంద్రబాబు సిఆర్‌డిఎ తరపున ఏం వాగ్దానం చేశారో అంతకు మించిన స్థాయిలో అమరావతి 2.0ను సిద్ధం చేస్తారని చెప్పారు. తుళ్లూరు, తాడేపల్లి, మంగళగిరి, మండలాలలోని 29 గ్రామల పరిధిలో 217.23 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలో ఎక్కడ ఏం నిర్మించాలనేది సిఆర్‌డిఎ బృహత్‌ప్రణాళికలో స్పష్టంగా ఉందన్నారు. వాటన్నింటి పూర్తితో దేశంలో అతిపెద్ద మెట్రో రీజియన్ డెవలప్‌మెంట్ అథారిటీగా సిఆర్‌డిఎ సరికొత్త చరిత్రను లిఖించబోతుందన్నారు. హైదరాబాద్‌ను మించిన అవకాశాల కేంద్రంగా అమరావతి అవుతుందని, ఇదే విషయాన్ని ప్రతిష్టాత్మక ఆర్కిటెక్చరల్ డైజెస్ట్ మ్యాగజైన్‌లోనూ ప్రస్తావించారని చెప్పారు. ప్రపంచంలోనే అత్యంత ఉత్తమమైన 6 భవిష్యత్ నగరాల్లో అమరావతి ఒకటిగా నిలవబోతుందని అందులో పేర్కొన్నారన్నారు. వైసిపి, జగన్ గ్రహణం తర్వాత ఇవాళ రాజధాని ప్రాంతంలో కలలకు కొత్తరెక్కలు వచ్చాయంటే అందుకు కారణం చంద్రబాబేనన్నారు.

జగన్ ముఠా మింగిన ప్రతి పైసానూ కక్కిస్తాం

ప్రజాశక్తి - వినుకొండ



అయిదేళ్లుగా అడ్డుఅదుపూ లేని దోపిడీతో జగన్‌రెడ్డి ముఠా మింగిన ప్రతిపైసా కక్కించి తీరతామని వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు పేర్కొన్నారు. ఈ మేరకు సోమవారం ఒక ప్రకటన జారీ చేశారు. అవినీతి తేలేంతవరకూ తాడేపల్లి నుంచి బయటకు దారి తీసే ప్రతిమార్గంలో పోలీసులు నిశితంగా నిఘా పెట్టాలని కోరారు. తాడేపల్లి ప్యాలెస్, చుట్టుపక్కల ప్రాంతాల్లోనే వైసిపి దొంగలు స్థావరాలు ఏర్పాటు చేసుకున్నారనే సమాచారం నేపథ్యంలో ఈ జాగ్రత్తలు తప్పనిసరన్నారు. ఇసుక, మద్యం సహా వైసిపి ప్రభుత్వంలో జరిగిన ప్రతి అవినీతి, అక్రమాలపై సరైన రీతిలో విచారణలు జరిపించాలని చంద్రబాబుకు విజ్ఞప్తి చేశారు. జ్యూడిషియల్ కమిషన్లు, ప్రత్యేకదర్యాప్తు బృందాలు ఏర్పాటు చేసి అందర్నీ బోనులో నిలబెట్టలని కోరారు. ముఖ్యంగా సమాచార, పౌరసంబంధాల శాఖ కమిషనర్‌గా పనిచేసిన విజయ్‌కుమార్‌రెడ్డిని అడ్డం పెట్టుకుని జగన్‌రెడ్డి సొంతపత్రికకు రూ.వందల కోట్ల ప్రకటనలు, డిజిటల్ ఆంధ్రప్రదేశ్ కార్పొరేషన్ ద్వారా ఐప్యాక్, అనుకూల మీడియా సంస్థలు, వ్యక్తులకు అక్రమంగా మళ్లించిన రూ.వందల కోట్ల రూపాయల లావాదేవీలపై ప్రత్యేకదష్టి పెట్టాలని కోరారు.



మాచర్ల నుండి బెంగళూరుకు ఆర్టీసీ సర్వీసు

ప్రజాశక్తి - మాచర్ల

మాచర్ల నుండి బెంగుళూరుకు ఆర్‌టిసి సూపర్ లగ్జరీ బస్సును అధికారులు సోమవారం ప్రారంభించారు. ప్రతి రోజు సాయంత్రం 5.30 కు మాచర్లలో బయలుదేరి, మరుసటి రోజు ఉదయం 6.30కు బెంగుళూరుకు చేరుకుంటుందని అధికారులు వివరించారు. మాచర్ల యర్రగొండపాలెం, మార్కపురం, పోరుమామిళ్ల, మైదకూరు, కడప, రాయచోటి, మదనపల్లి, చింతామణి తదితర పట్టణాల, నగరాల మీదుగా బెంగుళూరుకు చేరుకుంటుంది. తిరిగి బెంగుళూరులో ప్రతి రోజు సాయంత్రం బయలుదేరి మరుసటి రోజు ఉదయం మాచర్లకు సూపర్ లగ్జరీ బస్ చేరుకుంటుందని అధికారులు వివరించారు. కార్యక్రమంలో గ్యారేజి ఇన్‌చార్జీ షేక్ ఎమ్‌డి వలి, ట్రాఫిక్ ఇన్‌చార్జ్ బి.ఎల్ నాయక్, ప్రవీణ్, యూనియన్ నాయకులు మురహరి, సోమయ్య పాల్గొన్నారు.



గర్భిణులకు పౌష్టికాహారం పంపిణీ

ప్రజాశక్తి - పెదకూరపాడు

గర్భిణులకు మాగులూరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో సోమవారం పౌష్టికాహారాన్ని పంపిణీ చేశారు. గైనకాలజిస్ట్ విద్య, డాక్టర్ రమేష్‌బాబు మాట్లాడుతూప్రతి ఒక్కరూ పౌష్టికాహారాన్ని తీసుకోవడం ద్వారా జబ్బులు దూరంగా ఉండవచ్చుని అన్నారు. ఫౌండేషన్ సభ్యులు మాగలూరి కృష్ణారావు, కిరణ్, ఏపూరి లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.



టిడిపి నాయకునికి నివాళి

ప్రజాశక్తి - చిలకలూరిపేట

ప్రమాదవశాత్తు ఇటీవల మరణించిన టిడిపి నాయకులు పరుచూరి శ్రీనివాసరావు సంస్మరణ కార్యక్రమం మండల పరిధిలోని మద్దిరాలలో సోమవారం నిర్వహించారు. పలువురు నాయకులు హాజరై ఆయనకు నివాళులర్పించారు. వీరిలో నాయకులు షేక్ కరిముల్ల, జె.మధన్, ఎం.మల్లిబాబు, పి.సాంబశివరావు, ఆర్.రవికుమార్, సిహెచ్.నాగరాజు, ఎం.శ్రీను ఉన్నారు.

ఆత్మహత్యాయత్నం చేసిన ఉపసర్పంచ్ మృతి

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్ : ఎన్నికల్లో వైసిపి ఓటమిని తట్టుకోలేక పురుగు మందు తాగి ఆత్మహత్యానికి పాల్పడి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రెంటపాళ్ల ఉపసర్పంచ్ కొర్లకుంట నాగమల్లేశ్వరరావు (36) ఆదివారం మృతి చెందారు. మృతదేహాన్ని ర్యాలీగా రెంటపాళ్లకు తెచ్చారు. ఈ క్రమంలో గ్రామంలో అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు.



అడ్డదిడ్డంగా ఉన్న రోడ్లతో ప్రమాదాలు

ప్రజాశక్తి - చిలకలూరిపేట

పట్టణంలోని రోడ్డు అడ్డదిడ్డంగా ఉన్నాయని ప్రజా మేనిఫెస్టో కమిటీ కన్వీనర్ మాదాసు భానుప్రసాద్ అన్నారు. పట్టణంలోని పలు కూడళ్లను సోమవారం పరిశీలించిన ఆయన మాట్లాడుతూ స్థానిక అడ్డరోడ్డు సెంటర్‌లోని కళ్యాణి హోటల్ ఎదురుగా జాతీయ రహదారిపై గతంలో ఫుట్ ఓవర్ బ్రిడ్జి ఉండేదని, ప్రజలు ఉపయోగించని కారణంగా అసాంఘిక కార్యకలాపాలు జరుగుతుండడంతో ప్రభుత్వం తొలగించిందని అన్నారు. అయితే తొలగించిన ఆ ప్రదేశంలోని రోడ్డు పక్కనున్న సిమెంట్ దిమ్మలను మాత్రం తొలగించలేదని, ఆ ప్రాంతంలో సర్వీస్ రోడ్డు నిర్మించకపోవడంతో అక్కడ చెత్త, బహిరంగ యూరినల్స్ దుర్వాసనతో వస్తోందని చెప్పారు. అది నాలుగు రోడ్ల కూడలికి సమీపాన ఉండడం వల్ల వ్యర్థాల వల్ల ట్రాఫిక్ సమయంలో ప్రయాణికులకు చాలా అసౌకర్యంగా ఉందని చెప్పారు. హైవేకి ఇరువైపుల సుమారు వంద అడుగుల పొడవు ఉండే సర్వీస్ రోడ్డు నిర్మించాలని కోరారు. ఎఎంజి నుండి గణపవరం వైపు సర్వీస్ రోడ్డు వేయలేదన్నారు. నాదెండ్ల, గణపవరం వైపు నుండి డొంక రోడ్డులో నుండి పేట వైపు వచ్చే వాహనదారులు పట్టణానికి అనేక పనుల నిమిత్తం వస్తుంటారని, మెయిన్ రోడ్డు వద్ద హెచ్చరిక, సిగ్నల్ బోర్డులేమీ లేని కారణంగా వాహనదారులు కొంతమంది ప్రమాదాలకు గురై చనిపోయిన సందర్భాలూ ఉన్నాయని తెలిపారు. అధికారులు స్పందించి సర్వీస్ రోడ్డు ఏర్పాటు చేసి, బోర్డులు, స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలని కోరారు. ఆయనవెంట కె.భాస్కరరావు ఉన్నారు.

నకరికల్లు ఆర్‌బికె వద్ద శిలాఫలకాలు ధ్వంసం

ప్రజాశక్తి నకరికల్లు నకరికల్లు సచివాలయం, రైతు భరోసా కేంద్రాల వద్ద గల శిలాఫల కాలను గుర్తు తెలియని వ్యక్తులు ఆదివారం రాత్రి పగల గొట్టినట్లు ఎస్సై నాగేంద్ర రావు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ ప్రభుత్వ ఆస్తులకు ఎవరైనా నష్టం చేస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. వీఆర్వో గౌరీ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.





ప్రభుత్వ స్థలాలు అక్రమిస్తే చర్యలు

ప్రజాశక్తి -తాడికొండ : గ్రామ పరిసర ప్రాంతాలలో ప్రభుత్వ స్థలాలు ఆక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని వీఆర్వోలు పెట్లూరి మాల్యాద్రి, కే రాంబాబు హెచ్చరించారు. సోమవారం తాడికొండ శివారు బడేపురం గ్రామంలో రూ.లక్షలు విలువ చేసే చెరువు పోరంబోకు భూమిలో కొందరు అనధికారికంగా నివాసాలు ఏర్పాటు చేసుకున్నారు. గతంలో నివాసాలు ఏర్పాటు చేసుకుంటే వాటిని తొలగించారు. అధికారులు ఎన్నికల పనులలో నిమగ్నమై ఉండటంతో మరల నివాసాలు ఏర్పాటు చేసుకున్నారు విషయం తెలుసుకున్న వీఆర్వోలు ఆక్రమిత ప్రదేశానికి చేరుకొని చెప్పినా వారిని హెచ్చరించారు. త్వరితగతిన నివాసాలను తొలగించాలని లేకుంటే చర్యలు తప్పవని హెచ్చరించారు .

వాహన దగ్ధం కేసులో ఒకరికి రిమాండ్

ప్రజాశక్తి - నకరికల్లు

ఓట్ల లెక్కింపు సందర్భంగా ద్విచక్ర వాహనాన్ని దగ్ధం చేసిన కేసులో ఒకర్ని రిమాండ్‌కు పంపినట్లు ఎస్ఐ నాగేంద్రరావు సోమవారం తెలిపారు. మండలంలోని కుంకులగుంటకు చెందిన ముకుంద స్వరూప్ ద్విచక్ర వాహనంపై వెళుతుండగా అదే గ్రామానికి చెందిన గజ్జల కోటిరెడ్డి ఘర్షణ పడి ద్విచక్ర వాహనాన్ని తగలబెట్టాడు. స్వరూప్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి నిందితుణ్ణి అరెస్టు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

గ్లోబల్ ఐకాన్ అవార్డు గ్రహీతకు సన్మానం

ప్రజాశక్తి-పిడుగురాళ్ల

పట్టణ ఆర్యవైశ్య అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సాయి వృద్ధాశ్రమంలో సోమవారం సాధారణ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. దీనిలో భాగంగా వివేకానంద పబ్లిక్ స్కూల్ డైరెక్టర్ ఆత్మకూరి రామకృష్ణ మాస్టర్ ఇటీవల హైదరాబాద్ రవీంద్ర భారతిలో మంజునాథ ఫౌండేషన్ నుండి గ్లోబల్ ఐకాన్ అవార్డు అందుకున్న సందర్భంగా ప్రెసిడెంట్ గుండా బాలసైదారావు, స్టేట్ జాయింట్ సెక్రెటరీ కొత్త వెంకట చలపతిరావు సత్కరించారు. వృద్ధాశ్రమంలో వైస్ ప్రెసిడెంట్ మోటమర్రి భాస్కర్ అన్నదానం చేశారు. కె.మల్లికార్జునరావు, రంగారావు, కె.రామకృష్ణ, కుటుంబరావు పాల్గొన్నారు.

ఈపూరు ఇన్‌ఛార్జి ఎస్ఐగా అనిల్ కుమార్

ప్రజాశక్తి-ఈపూరు : ఈపూరు ఇన్‌ఛార్జి ఎస్ఐగా జి.అనిల్ కుమార్ సోమవారం బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ పనిచేస్తున్న ఎస్సై షేక్ మహమ్మద్ ఫిరోజ్ సెలవుపై వెళ్లడంతో పోలీసు ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు అనిల్ కుమార్ బాధ్యతలు స్వీకరించారు.

కూటమి గెలుపుపై ఆలయ సందర్శన

ప్రజాశక్తి - విజయపురిసౌత్ : రాష్ట్రంలో కూటమి విజయం సాధించిన సందర్భంగా టిడిపి, జనసేన కార్యకర్తలు విజయపురిసౌత్‌లో సాగర మాత ఆలయాన్ని సోమవారం సందర్శించారు. వివిధ ప్రాంతాల నుంచి శ్రేణులు భారీగా తరలిరావడంతో ఆలయం వద్ద సందడి నెలకొంది. కృష్ణవేణి పుష్కర ఘాట్, లాంచీ స్టేషన్, నూతన వంతెన ప్రాంతాలు సందర్శకులతో కోలాహలంగా మారాయి.



పొక్లెయినర్‌తో అక్రమ కట్టడం కూల్చివేత

వివాదాస్పద భూమిలో ఆక్రమ నిర్మాణం కూల్చివేత

ప్రజాశక్తి - మంగళగిరి

మంగళగిరి పట్టణంలోని శ్రీ లక్ష్మీనరసింహస్వామి కాలనీ సమీపంలో వివాదాస్పద భూమిలో అక్రమ కట్టడాన్ని సోమవారం మంగళగిరి తాడేపల్లి నగరపాలక సంస్థ టౌన్ ప్లానింగ్ అధికారులు, పోలీస్ బలగాలతో అక్రమ కట్టడానికి కూల్చివేశారు. దీనికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. పట్నానికి చెందిన కే వెంకటేశ్వర్లు సర్వేనెంబర్ 142లో 46 సెంట్లు భూమిని 1984 ఏప్రిల్ 16వ తేదీన చింత క్రింది సూర్యనారాయణ కొనుగోలు చేశారు. అయితే తన మనవడు కే కృష్ణ కిషోర్ ఒక డాక్యుమెంట్ ఆధారంగా 44 సెంట్లు భూమిని వారసత్వంగా రిజిస్ట్రేషన్ చేయించుకుని మంగళగిరి తాసిల్దార్ కార్యాలయంలో పాస్ పుస్తకాలు పొందారు. దీనిపై చింతక్రింది సూర్యనారాయణ పోరాటం ఫలితంగా అప్పటి గుంటూరు జాయింట్ కలెక్టర్ ఆదేశాల మేరకు కుంచాల కృష్ణ కిషోర్ పాస్ పుస్తకాలను రద్దు పరిచి, రెవెన్యూ రికార్డులలో పేర్లు తొలగించారు. నిజమైన హక్కు దారుడైన చింతక్రింది సూర్యనారాయణ వద్ద నుండి మంగళగిరి పట్టణానికి చెందిన టిడిపి నాయకులు పోతినేని శ్రీనివాసరావు 2017 సంవత్సరం లో 34 సెంట్ల భూమిని కోనుగోలు చేశారు. రిజిస్ట్రేషన్ పక్రియ అనంతరం పోతినేని శ్రీనివాసరావు రెవెన్యూ రికార్డులలో తన పేరు నమోదు చేయించుకుని పాస్ పుస్తకాలు పోందారు. ల్యాండ్ కన్వెన్షన్ చేయించుకుని మున్సిపల్ టాక్స్ కడుతూ, సీఆర్డీయే అప్రూవల్ పోందారు. అప్పటినుండి ఈ భూమిపై టిడిపి నాయకులు పోతినేని శ్రీనివాసరావు, కే కృష్ణకిషోర్ల మధ్య వివాదం నెలకొని ఉంది. వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత కృష్ణ కిషోర్ ఆ భూమి లోకి వెళ్లడం జరిగింది. అప్పటినుండి కృష్ణ కిషోర్ కు, పోతినేని శ్రీనివాసల మధ్య వివాదం జరుగుతూనే ఉంది. ఇటీవల ఆస్థలంలో కృష్ణ కిషోర్ అనుమతి లేకుండా భవనాన్ని నిర్మించడం జరిగింది. దీనిపై కార్పొరేషన్ అధికారులకు పోతినేని శ్రీనివాసరావు ఫిర్యాదు చేశారు. ఇటీవల జరిగిన ఎన్నికల్లో టిడిపి అధికారంలోకి వచ్చింది. దీంతో ఈ భూ వివాదం మరలా చెలరేగింది. దీంతో సోమవారం అక్రమ కట్టడం జరిగిందని చెప్పి కార్పొరేషన్ అధికారులు, పోలీసుల బందోబస్తు మధ్య కూల్చివేయడం జరిగింది. కూల్చి వేసే సమయంలో పోలీసులు కృష్ణ కిషోర్ దగ్గర ఉన్న ఆధారాలు తీసుకురమ్మని చెప్పినప్పటికీ ఆయన చూపించకపోవడంతో భవనాన్ని కూల్చివేయడం జరిగింది.

నష్టపోయిన పసుపు రైతులకు పరిహారం చెల్లించాలి

సబ్ కలెక్టర్‌తో రైతులు, రైతు సంఘం నాయకుల చర్చలు

ప్రజాశక్తి - తెనాలి

కోల్డ్ స్టోరేజ్‌లో సంభవించిన అగ్ని ప్రమాదంలో పసుపు రైతులు తీవ్రంగా నష్టపోయారని వారిని ఆదుకునేందుకు ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని ఎంపి కౌలు రైతుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి జమలయ్య డిమాండ్ చేశారు. దుగ్గిరాల శుభం మహేశ్వరి కోల్డ్ స్టోరేజ్ అగ్ని బాధిత పసుపు రైతులు, కౌలు రైతు సంఘం, రైతు సంఘం నాయకులతో సబ్ కలెక్టర్ ప్రఖర్ జైన్ మాట్లాడారు. తొలుత నాయకులు రైతుల తరపున వారి ఇబ్బందిని సబ్ కలెక్టర్కు వివరించారు. నష్టపోయిన రైతులకు క్వింటాళ్ కు రూ 12,500 చొప్పున ప్రభుత్వం చెల్లించాలని సబ్ కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. రైతుల నష్టపరిహారాన్ని నెల వ్యవధిలో ఇప్పించాలని కోరారు. నష్టపోయిన రైతాంగం పట్ల యాజమాన్యం కుట్రపూరితంగా వ్యవహరించిందని, కోల్డ్ స్టోరేజి యజమానిపై ఆర్ఆర్ యాక్ట్ ప్రకారం చర్యలు తీసుకుని ఆయన ఆస్తులను విక్రయించి నష్టపరిహారం చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. కోల్డ్ స్టోరేజీలో సరుకును భద్రపరిచినపుడు ఫ్లోటింగ్ ఇన్సూరెన్స్ చేయాల్సి ఉండగా, దానికి బదులు ఫ్లాట్ ఇన్సూరెన్స్ చేయడంతో రైతులు నష్టపోయారని వాపోయారు. ఈ విషయంలో మార్కెటింగ్ శాఖ, భీమా అధికారులు అలసత్వం కూడా ఉందని ఆరోపించారు. అధిక వడ్డీలు, ఇన్సూరెన్స్, ముక్కు పిండి వసూలు చేసిన యజమానిపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని సబ్ కలెక్టర్ ను కోరారు. దీనిపై స్పందించిన సబ్ కలెక్టర్ మాట్లాడుతూ రైతులు కోరిన పరిహారానికి, నష్టపోయిన పంటకు వచ్చే ఇన్సూరెన్స్ కు మధ్య ఉన్న వ్యత్యాసం రూ.8వేలని, ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళతానని, ఇన్సూరెన్స్ ప్రక్రియలో జరుగుతున్న జాప్యం గురించి ముంబై బీమా అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటానని అన్నారు. సమావేశంలో బాపట్ల జిల్లా రైతు సంఘం అధ్యక్షులు వేములపల్లి వెంకటరామయ్య, పసుపు రైతుల సంఘం రాష్ట్ర కమిటి సభ్యులు ములక శివ సాంబిరెడ్డి, యార్లగడ్డ వెంకటేశ్వరరావు, గద్దె శ్రీహరి, నాగ సుజాత, కొల్లి రంగారెడ్డి, పేర్ని రవికిషోర్, ఎల్ నాగేశ్వర రెడ్డి, రామస్వామి, చందు సత్యనారాయణ, జి సుబ్బారావు, బొల్లిముంత రామారావు పాల్గొన్నారు.



రైతులు రైతు సంఘం నాయకులతో మాట్లాడుతున్న సబ్ కలెక్టర్ ప్రఖర్ జైన్

టిడిపి అరాచకాలకు వైసిపి ఖండన

ప్రజాశక్తి-తాడేపల్లి

నియోజకవర్గంలో టిడిపి కార్యకర్తలు సాగిస్తున్న అరాచకాలను వైసిపి ఎంటిఎంసి అధ్యక్షులు డి.వేమారెడ్డి తీవ్రంగా ఖండించారు. సోమవారం మున్సిపల్ జోనల్ కార్యాలయం సమీపంలోని ఆ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మంగళగిరి వైసిపి కార్యకర్త రాజ్‌కుమార్‌పై జరిగిన దాడిని తప్పుబట్టారు. కిడ్నాప్ తరహాలో అజ్ఞాతంలోకి తీసుకెళ్లిన రాజ్‌కుమార్ ఆచూకీ ఇంతవరకు తెలియలేదన్నారు. దీంతో కుటుంబ సభ్యులు ఆందోళన చెందుతున్నారని చెప్పారు. ఎన్నికల వస్తూ ఉంటాయి పోతూ ఉంటాయని, ప్రజాస్వామ్యంలో గెలుపోటములు సహజమని స్పష్టం చేశారు. రాజకీయాల కోసం యువత తమ జీవితాన్ని నాశనం చేసుకోవద్దని సూచించారు. ఇటువంటి ఘటనలను ప్రోత్సహించవద్దని అన్ని రాజకీయ పార్టీలకు విజ్ఞప్తి చేశారు. ఓటమిని తమ పార్టీ అంగీకరిస్తుందని, దాడులు మంచి పద్ధతి కాదని చెప్పారు. సోషల్ మీడియా వేదికగా ఇరుపార్టీల కార్యకర్తలు హద్దు మీరిన మాట వాస్తవమేనని తెలిపారు. ఇప్పటికైనా పోలీసులు రాజ్‌కుమార్ ఎక్కడున్నాడో వెతికి కుటుంబ సభ్యులకు అప్పజెప్పాలని కోరారు. ఈ సమావేశంలో మాజీ మున్సిపల్ వైస్‌చైర్మన్ డి.రామకృష్ణారెడ్డి, కృష్ణమూర్తి, యు.కల్యాణ్, ఎం.అంజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.





విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న నాయకులు

చేనేతలకే మంత్రిపదవి కేటాయించాలి

ఆల్ ఇండియా వీవర్స్ ఫెడరేషన్ డిమాండ్

ప్రజాశక్తి - మంగళగిరి

చేనేతలు ఎదుర్కొంటున్న సమస్యల పట్ల అవగాహన కలిగి వాటికి పరిష్కారం జరగాలంటే చేనేత సామాజి వర్గానికి చెందిన వారికే మంత్రి పదవి కేటాయించాలని ఆల్ ఇండియా వీవర్స్ ఫెడరేషన్ జనరల్ సెక్రెటరీ డాక్టర్ సమతం మహేష్ డిమాండ్ చేశారు. మంగళగిరి నగరంలోని ప్రెస్ క్లబ్ లో సోమవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆల్ ఇండియా వీవర్స్ ఫెడరేషన్ కార్యదర్శి సమతం మహేష్ మాట్లాడుతూ వ్యవసాయం తర్వాత అతిపెద్ద రంగంగా చేనేత పరిశ్రమ ఉందని కానీ గత 20 ఏళ్ల నుండి చేనేత రంగం తీవ్ర సంఘక్షోభంలోకి వెళ్లిందని ఉపాధి అవకాశాలు తగ్గిపోయి, ఈ వృత్తిపై ఆధారపడిన వారు ఆర్థిక ఇబ్బందులతో ఆత్మహత్యలు చేసుకుంటున్నారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చేనేత పరిశ్రమను ఆదుకోవాలని, ప్రత్యేకించి రాష్ట్రంలో నూతనంగా ఏర్పడబోయే ఎన్డీఏ ప్రభుత్వంలో మా సమస్యల పట్ల పూర్తిస్థాయిలో క్షేత్రస్థాయిలో పరిష్కారం కావాలని దీనికి మా సామాజిక వర్గానికి మంత్రిత్వ శాఖను కేటాయించాలని డాక్టర్ సమతం మహేష్ కోరారు. ఆల్ ఇండియా వీవర్స్ ఫెడరేషన్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు యనమల శివరాం ప్రసాద్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా చేనేతలు 50 లక్షల మంది ఉన్నారని వీరంతా టిడిపి కూటమికి ఓట్లు వేసి గెలిపించారని మా చేనేత వర్గానికి నూతన ప్రభుత్వం సహాయం చేయాలని ఆయన కోరారు. ఆల్ ఇండియా వీవర్స్ ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు, జాతీయ సభ్యులు పిల్లలమర్రి నాగేశ్వరావు మాట్లాడుతూ గత ప్రభుత్వాలు తీసుకున్న చర్యలు వలన చేనేత పరిశ్రమ తీవ్ర సంక్షోభంలోకి నెట్టబడిందని, ప్రస్తుతమున్న 756 చేనేత సహకార సంఘాలు 90 శాతం మేర నిర్వీర్యం అయ్యాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. 20 సంవత్సరాల నుండి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చేస్తున్న విధాన పరమైన చర్యలు వల్ల చేనేతలకు పనులు, ఉపాధి లేక కుటుంబాలు చిన్నాభిన్నమయ్యాయని నాగేశ్వరావు అన్నారు. ప్రస్తుత కేంద్ర ప్రభుత్వాలు మా చేనేత రంగాన్ని ఆదుకోవాలని పిల్లలమర్రి నాగేశ్వరావు విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు వాస పల్లపు రాజు, రాష్ట్ర నాయకులు చింత నాగరాజు, నాయకులు రామనాథం పరమేశ్వరరావు, బత్తూరి మోహన్ రావు, గజవల్లి వెంకటకృష్ణ, దొడ్డి ఈశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.



గర్భిణులకు పౌష్టికాహారాన్ని అందజేస్తున్న వైద్యులు

గర్భిణులకు పౌష్టికాహం అందజేత

ప్రజాశక్తి - దుగ్గిరాల

గర్భిణులు ఆందోళన పడకుండా వైద్యుల సలహాలు సూచనలు పాటిస్తూ తగిన జాగ్రత్తలు తీసుకోవాలని దుగ్గిరాల పి.హెచ్.సి వైద్యాధికారి డాక్టర్ అబ్దుల్ రెహమాన్ అన్నారు . ప్రధానమంత్రి సురక్షిత్ మాతృత్వ అభియాన్ కార్యక్రమంలో భాగంగా ప్రతినెల 9వ తేదీన గర్భిణులకు నిర్వహించే అవగాహన సదస్సును సోమవారం పీహెచ్సీలో నిర్వహించారు గర్భిణులకు పరీక్షలు నిర్వహించి తగిన మందులను అందజేశారు. రక్తహీనత, బిపి, థైరాయిడ్‌ల గురించి కాన్పు సమయంలో ఎటువంటి ఇబ్బంది లేకుండా అవగాహన కల్పిస్తున్నట్టు ఆయన తెలిపారు. కల్పించారు. ఉద్యోగి చుండూరు భాస్కరరావు తన సతీమణి దివంగత పద్మ ఫౌండేషన్ పేరుతో రక్తహీనత బారిన పడకుండా ప్రతినెల ఆకుకూరలు డ్రై ఫ్రూట్స్ రాగిపిండి అందజేసారు. ఆర్థికంగా ఇబ్బంది పడే గర్భిణీలకు కిరాణా సామాగ్రిని కూడా అందజేస్తారు. ఈ సందర్భంగా డాక్టర్ రెహమాన్ ఆయనకు కృతజ్ఞతలు తెలియజేశారు.

హెరిటేజ్ ఉద్యోగిపై తేనెటీగల దాడి



ప్రజాశక్తి-తాడేపల్లి

అమరావతి కరకట్టపై గల టిడిపి జాతీయ అధ్యక్షులు చంద్రబాబు ఇంటి ముందు సోమవారం తేనెటీగల దాడి జరిగింది. ఈ దాడితో హెరిటేజ్ ఉద్యోగి శివశ్రీనివాస్ తీవ్రంగా గాయపడ్డాడు. అక్కడే ఉన్న జాస్తి వీరాంజనేయులు, పోలీసు సిబ్బంది మల్లేశ్వరరావు, ఖాదర్‌బాష, రమేష్‌బాబు తేనెటీగలను తరిమివేశారు. దుప్పట్లు, సంచులతో బాధితుడికి కప్పి ఉపశమనం కలిపించారు. ఆపై విజయవాడ ఆసుపత్రికి తరలించారు. కరకట్టకు ఇరువైపులా చెట్లను శుభ్రం చేసే పనిలో ప్రొక్లెయినర్ పని చేస్తుండగా వాటిలో నుంచి తేనెటీగలు వచ్చి దాడి చేశాయి. 108 అంబులెన్స్‌కు ఫోన్ చేసినా వెంటనే స్పందించలేదని వీరాంజనేయులు తెలిపారు.



అన్నమాచార్య కీర్తనలు ఆలపిస్తున్న డాక్టర్ పురుషోత్తమరావు

అన్నమాచార్య సంకీర్తన ఉత్సవాలు

ప్రజాశక్తి - తెనాలి

పట్టణానికి చెందిన అన్నమాచార్య సంకీర్తన సంస్కృత సంస్థ ఆధ్వర్యంలో తాళ్లపాక అన్నమాచార్య 616 జయంతి సందర్భంగా స్థానిక కొత్తపేటలోని హెూటల్ గ్రాండ్ అదితి ఫంక్షన్ హాల్ లో అన్నమాచార్య సంకీర్తనాలాపన నిర్వహించారు. శ్రీలత, దివ్యశ్రీ, కొండపి వసుంధర, టీ వీ ఎస్ శాస్త్రి, దేవి లలిత, శ్రీమన్నారాయణ, శ్రీమన్నారాయణ, డాక్టర్, కె.పురుషోత్తమరావు అన్నమాచార్య కీర్తనలను మధురంగా ఆలపించారు. కార్యక్రమంలో రత్నశ్రీ, ఎం కార్తీక్, సుచరిత, పర్చూరు సుబ్బారావు, నరసింహారావు, శంకర్ రాజు పాల్గొనగా గౌరావఝుల ఆంజనేయ శాస్త్రి వయోలిన్, కానూరు వెంకట రామకష్ణ మదంగం, నాగు తబలా, వెంకటేశ్వరావు కీ బోర్డుపై వాయిద్య సహకారం అందించారు.

నారా భువనేశ్వరి, లోకేశ్‌ను కలిసిన నరసరావుపేట ఎమ్మెల్యే దంపతులు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

సార్వత్రిక ఎన్నికలలో చంద్రబాబు నాయుడు, లోకేష్ సహకారంతో రికార్డు మెజార్టీతో విజయం సాధించడం జరిగిందని నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు అన్నారు. సోమవారం ఉండవల్లి లోని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నివాసంలో ఆయన సతీమణి నారా భువనేశ్వరిని, టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి మంగళగిరి ఎమ్మెల్యే నారా లోకేష్ లను ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు ఆయన భార్య సుధారాణి మర్యాద పూర్వకంగా కలిశారు. తనకు దక్కిన ఈ అవకాశాన్ని ప్రజా సేవ చేసేందుకు కృషి చేస్తానని సేవ చేసేందుకే రాజకీయాలలోకి వచ్చానన్నారు. సామాన్య కుటుంబం నుండి వచ్చిన వ్యక్తిని అసెంబ్లీకి పంపించిన ఘనత నారా చంద్రబాబు నాయుడిదన్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి నిత్యం కృషి చేయాలని నరసరావుపేట నియోజకవర్గంలో టిడిపి బలోపేతం చేయడానికి కృషి చేయాలని భువనేశ్వరి, లోకేష్ సూచించినట్లు ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ పేర్కొన్నారు.



నారా భువనేశ్వరికి పుష్పగుచ్ఛం అందజేస్తున్న చదలవాడ దంపతులు



ఎమ్మెల్యే నారా లోకేష్ తో డాక్టర్ చదలవాడ దంపతులు



మాట్లాడుతున్న డాక్టర్ స్రవంతి

లలితా హాస్పిటల్‌లో క్యేన్సర్‌పై అవగాహన

ప్రజాశక్తి-గుంటూరు

స్థానిక లలితా హాస్పిటల్ ఆవరణలోని ఆరియా క్యాన్సర్ సెంటర్‌లో జూన్ నెలను 'నేషనల్ క్యాన్సర్ సర్వైవర్స్ మాసం'గా ప్రకటించిన నేపథ్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. లలితా హాస్పిటల్స్ డైరెక్టర్, చీఫ్ మెడికల్ ఆంకాలజిస్ట్ డాక్టర్ స్రవంతి యోగా, మెడిటేషన్ సెషన్‌ను, ఇంటరాక్టివ్ ప్రోగామ్ నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ స్రవంతి మాట్లాడుతూ క్యాన్సర్ బాధితులకు సంఘీభావం తెలపటానికి, వారికి సహాయం అందించటానికి ఇది ఒక మంచి అవకాశం అన్నారు. దేశంలో క్యాన్సర్ వ్యాధి ఎక్కువగా సంభవిస్తుందని, ప్రతి తొమ్మిది మందిలో ఒకరికి వారి జీవిత కాలంలో ఏదో ఒక రకమైన క్యాన్సర్ వచ్చే ప్రమాదం ఉందన్నారు. ముందుగానే రోగ నిర్ధారణ, చికిత్స చేయటం చాలా ముఖ్యం అన్నారు. కారణం లేకుండా బరువు తగ్గటం, అసాధారణ వాపు లేదా గడ్డలు, రొమ్ములో గడ్డలు, దగ్గు, గొంతు బొంగురుపోవటం(మూడు వారాల కంటే ఎక్కువ), పుండ్లు మానకపోవటం, అధిక రక్తస్రావం, మూత్రం, మలంలో రక్తం, నిరంతర నొప్పి రావటం వంటివి క్యాన్సర్ లక్షణాలు అన్నారు. క్యాన్సర్ భారాన్ని తగ్గించటానికి ప్రారంభ లక్షణాలు, సంకేతాలు, నియంత్రించగల ప్రమాద కారకాల గురించి సాధారణ ప్రజలకు అవగాహన కల్పించటం ఎంతో ముఖ్యం అని డాక్టర్ స్రవంతి అన్నారు.క్యాన్సర్ సర్జన్ డాక్టర్ అయ్యప్ప మాట్లాడుతూ అందుబాటులో ఉన్న వివిధ అధునాతన చికిత్సలైన ప్రెసిషన్ మెడిసిన్, కీమో థెరపి, టార్గెటెడ్ థెరపి, ఇమ్యునోథెరపి, హార్మన్ థెరపి, రేడియోషన్ థెరపి, ఆంకోసర్జరీల గురించి తెలిపారు. క్యాన్సర్‌ను తొలి దశలో గుర్తించేందుకు స్క్రీనింగ్ పరీక్షలు చేయించుకోవటం ప్రాముఖ్యత గురించి మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ ఉమాశంకర్ వివరించారు. క్యాన్సర్ స్క్రీనింగ్ కోసం డిజిటల్ మామోగ్రామ్, హోల్ బాడీ సిటి, ఎంఆర్ఐ స్కాన్, ఎండోస్కోపిక్, బ్రోంకోస్కోపిక్ పరీక్షలు, బయాప్సీలు, బయో మార్కర్లు, ఇంటర్వెన్షనల్ రేడియాలజీ, నావిగేషన్ గైడెడ్ ప్రొసీజర్ మొదలైన అన్ని రోగ నిర్ధారణ సౌకర్యాలు ఒకేచోట ఉన్నాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో క్యాన్సర్‌తో పోరాడి కోలుకున్న వారు తమ అనుభవాలను పంచుకున్నారు. తర్వాత యోగా, ధ్యానం చేశారు.

హిందూ ఫార్మసీలో ఎన్ఇపిపై అవగాహన సదస్సు

ప్రజాశక్తి-గుంటూరు



సదస్సులో మాట్లాడుతున్న డాక్టర్ జిలానీ

స్థానిక అమరావతి రోడ్డులోని హిందూ ఫార్మసీ కళాశాలలో 'నూతన విద్యా విధానం-2020' పై సోమవారం అవగాహనా సదస్సు నిర్వహించారు. ముఖ్య అతిధిగా హైదరా బాద్‌లోని కేంద్రీయ విశ్వవిద్యా లయం డైరెక్టర్ ప్రొఫెసర్ డాక్టర్ ఎస్.జిలాని హాజరై వివిధ విశ్వవిద్యాలయాలలో చేసిన సేవలను గురించి తెలియచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కళాశాల అధ్యాపకులకు నూతన విద్యా విధానం, దాని వలన ప్రయోజనాలు గురించి తెలియ చేశారు. ప్రస్తుతం అమలులో ఉన్న ఎన్ఐఆర్ఎఫ్, న్యాక్ (నేషనల్ అసెస్‌మెంట్ అండ్ అక్రిడిటేషన్ కౌన్సిల్) గుర్తింపు పొందటానికి అవసరమైన మౌలిక వసతులు సంబంధిత ప్రమాణాల గురించి వివరించారు. ఎన్ఐఆర్ఎఫ్, న్యాక్ ఇన్స్‌పెక్షన్‌లలో ఉన్నత ర్యాంకులు పొందిన కళాశాలలు, డీమ్డ్ యూనివర్సిటీ లుగా ఆ తరువాత స్వయం ప్రతిపత్తి గల విద్యా సంస్థలుగా గుర్తింపు పొందటానికి అవసరమైన మౌలిక వసతులు ఇతర ప్రమాణాలను గురించి వివరించారు. కళాశాల చైర్మన్ జూపూడి రంగరాజు మాట్లాడుతూ న్యాక్ గుర్తింపు పొందటానికి అధ్యాపకులు అంకిత భావంతో పని చేయాలని అన్నారు. అనంతరం కళాశాల యాజమాన్యం ముఖ్యఅతిధిని శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ, కరస్పాండెంట్ డాక్టర్ ఎస్.మధుసూదనరావు, కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎం.వి.నాగభూషణం, గౌరవ చైర్మన్ డాక్టర్ మన్నవ రాధాకష్ణమూర్తి, న్యాక్ కో-ఆర్డినేటర్ డాక్టర్ కె.రాజ్‌కుమార్, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ ఎ.ప్రత్యూష తదితరులు పాల్గొన్నారు.

లాం ఫారంలో మిరప విత్తనాలు అమ్మకానికి సిద్ధం

ప్రజాశక్తి-గుంటూరు

లాం ఫారంలోనిఉద్యాన పరిశోధనా స్థానములో ఈనెల 13వ తేది నుండి ఎల్.సి.ఎ-625, ఎల్.సి.ఎ-643 మిరప రకాల ఫౌండేషన్ విత్తనం విక్రయిస్తున్నట్లు పరిశోధనా స్థానం ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్. కె.గిరిధర్ తెలియజేశారు. వీటిలో ఎల్.సి.ఎ-643 రకం కాయలు బాగా పొడవుగా, లావుగా, ఎక్కువ ఘాటు, రంగు కలిగి ఎండిన కాయలు బ్యాడిగ రకం వలె ముడతలు కలిగి ఉంటుందని, ఈ రకము పచ్చిమిరప, ఎండు మిరపకు అనువైన రకము అని తెలిపారు. అలాగే ఎల్.సి.ఎ-625 రకము కాయలు మధ్యస్థ పొడవుతో సన్నగా ఉండి, అధికమైన ఘాటుతో మంచి రంగును కలిగి ఉంటాయన్నారు. కోత ఆలస్యమైనప్పటకీ కాయ రంగును కోల్పోదని, కాయ నిల్వలో కూడా 2, 3 నెలలు రంగును కోల్పోకుండా ఉంటుందని, బెట్టను తట్టుకోగల రకము అని, ఎద పెట్టి నాటుకోవటానికి బాగా అనుకూలమైన రకము అన్నారు. విత్తనాలు కొనదలచిన రైతులు నేరుగా ఉద్యాన పరిశోధనా స్థానము, లాం ఫారంలో ప్రతి రోజు ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 4 గంటలలోపు విత్తనము లభ్యత వున్నంత వరకు పొందవచ్చున్నారు. రెండవ శనివారం, ప్రతి ఆదివారం శెలవు అని తెలిపారు. విత్తనము ధర రూ.1,200లు చెల్లించాల్సి ఉంటుందన్నారు.ఈ రకం మిరప విత్తనాలు కేవలం ఉద్యాన పరిశోధనా స్థానం, లాం ఫారంలో మాత్రమే పొందాలని, అవే పేర్లతో బయట ఎవరైనా ఈ విత్తనాలు విక్రయించాలని చూస్తే రైతులు వాటిని కొనుగోలు చేసి మోసపోవద్దని గిరిధర్ విజ్ఞప్తి చేశారు. ఇతర వివరాలకు 9989809554, 73826 33661 నంబర్లలో సంప్రదించాలిన సూచించారు.

పాఠశాల స్థాయి నుండే కంప్యూటర్ పరిజ్ఞానం : ఎమ్మెల్సీ కెఎస్

ప్రజాశక్తి-గుంటూరు



శిక్షణలో పాల్గొన్న విద్యార్థులతో ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు తదితరులు

ప్రస్తుత ఆధునిక సమాజంలో ప్రతి విద్యార్థి పాఠశాల స్థాయి నుండే కంప్యూటర్ పరిజ్ఞానం పెంచుకోవాల్సిన అవసరం ఉందని ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు అన్నారు. స్థానిక ఇన్నర్ రింగురోడ్డులోని ప్రగతి నగర్‌లో, సుందరయ్య విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో నెలరోజుల పాటు నిర్వహించిన ఉచిత కంప్యూటర్ శిక్షణ తరగతులు ముగిశాయి. ఈ సందర్భంగా నిర్వహించిన ముగింపు కార్యక్రమంలో ఎమ్మెల్సీ లక్ష్మణరావు పాల్గొని విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేశారు. అనంతరం కెఎస్ లక్ష్మణరావు మాట్లా డుతూ ప్రస్తుత సమాజంలో కంప్యూటర్ పరిజ్ఞానం ఎంతో ఆవశ్యకత ఉందన్నారు. విద్యార్థులు ఉద్యోగ కల్పన సాధించాలంటే కంప్యూటర్ పరిజ్ఞానం కూడా అవసరం అన్నారు. అలాంటి పరిజ్ఞానం ఉచిత శిక్షణ ద్వారా అందించటం అభినందనీయమని అన్నారు. మాజీ కార్పొరేటర్ మద్దిరాల మ్యాని, రెడ్డిపాలెం మాజీ సర్పంచ్ కంది సంజీవరెడ్డి మాట్లాడుతూ వేసవిలో విద్యార్థులకు సమయం దుర్వినియోగం కాకుండా ఇలాంటి శిక్షణ ఇవ్వటం అభినందనీయం అన్నారు. విద్యార్థుల ఎదుగుదలకు ఇలాంటి కార్యక్రమాలు దోహద పడతాయని, విద్యార్థులు భవిష్యత్తులో ఎదగాలంటే ఇలాంటి శిక్షణ కోర్సులు ఎంతైనా అవసరమని, ఇలాంటి కోర్సులను నేర్పించిన సుందరయ్య విజ్ఞాన కేంద్రం నిర్వాహకులకు, విద్యార్థులకు కంప్యూటర్ శిక్షణ అందించిన టీచర్ మార్క్‌కు అభినందనలు తెలియజేశారు. భవిష్యత్తులో ఇలాంటి కార్యక్రమాల నిర్వహణకు మా వంతు సహాయ సహకారాలు అందిస్తా మన్నారు. విద్యార్థులకు సర్టిఫికెట్స్‌ను కె ఎస్ లక్ష్మణరావు, మాజీ కార్పొరేటర్ మద్దిరాల మ్యాని, కంది సంజీవరెడ్డి చేతులమీదుగా అంద జేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్ర మానికి విజ్ఞాన కేంద్రం కన్వీనర్ కె.నళినికాంత్ అధ్యక్షత వహించి మాట్లాడుతూ గత మూడు సంవత్సరాలుగా కంప్యూటర్ శిక్షణ ఇస్తున్నామని, దీంతోపాటు గత పది సంవత్సరాల నుండి సాయంత్రం 6 గంటల నుంచి 8 గంటల వరకు ఉచిత ట్యూషన్ నిర్వహిస్తున్నామని తెలిపారు. అనంతరం సాంస్కృతి కార్యక్రమాలు, ఆటపాటలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కె.శ్రీనివాస రావు, ఎస్.కె మస్తాన్‌వలి , ఫాతిమ, వెంకటేశ్వరరావు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.



విద్యార్థినుల నృత్య ప్రదర్శన

అమరావతిలో శరవేగంగా 10 ఎంఎల్డీ వాటర్ ప్లాంటు పనులు

ప్రజాశక్తి - తుళ్లూరు

రాజధాని అమరావతి పరిధిలోని రాయపూడి గ్రామంలో వాటర్ ప్లాంట్ ప్రాజెక్టు నిర్మాణ పనులను సి ఆర్ డి ఎ కమిషనర్ వివేక్ యాదవ్ సోమవారం పరిశీలించారు. రోజుకి కోటి లీటర్లు తాగునీటిని సరఫరా చేసేలా 10 ఎంఎల్‌డీ సామర్థ్యం కలిగిన వాటర్ ప్లాంటు నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తిచేయాలని అధికారులను ఆయన ఆదేశించారు.రాజధానిలోని సచివాలయం, హైకోర్టు, అసెంబ్లీ భవనాలతో పాటు వివిధ విశ్వ విద్యాలయాలకు సంబంధించి రోజుకు 75 వేల జనాభాకు సరిపడే తాగునీటిని వాటర్ ప్లాంటు ద్వారా సరఫరా చేయనున్నందున నిర్మాణ పనులు వేగవంతం చేయాల్సిన అవసరం ఉందన్నారు. సీడ్‌యాక్సెస్ రోడ్డు, కరకట్ట రోడ్డుపై 2 వేలకు పైగా ఉన్న విద్యుత్ దీపాలకు మరమ్మతులు పూర్తిచేశామని ఇంజినీరింగ్ అధికారులు కమిషనర్ కు వివరించగా వెంటనే దీపాలను వెలగించాలని సూచించారు. అమరావతిలో ప్రధాన అనుసంధాన రహదార్లపై యుద్ధప్రాతిపదికన జరుగుతున్న జంగిల్ క్లియరెన్స్ పనులను పరిశీలించారు. అదే విధంగా అమరావతి స్మార్ట్ సిటీ పనులను పరిశీలించి అభివృద్ధి పనులను పూర్తిచేయాలని అధికారులకు ఆదేశాలు జారీచేశారు. కార్యక్రమంలో సంస్థ అదనపు కమిషనర్ కట్టా సింహాచలం, చీఫ్ ఇంజినీర్‌లు సిహెచ్ ధనుంజయజి వి పళ్లంరాజు పి శివ ప్రసాద్‌రాజు, ఇంజినీరింగ్ సిబ్బంది పాల్గొన్నారు.



రాయపూడిలో వాటర్ ప్లాంట్ పనులను పరిశీలిస్తున్న సిఆర్‌డిఎ కమిషనర్ వివేక్ యాదవ్, ఇతర అధికారులు